ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 ఖమ్మం

ఆదివారం 27 ఆగస్టు 2017



పరిష్కారం లభించేనా?

- కాలుష్యం కోరల్లో పారిశ్రామిక ప్రాంతాలు
- కలుషితమవుతున్న గోదావరి, కిన్నెరసాని
- అడవి తల్లిపై గొడ్డలి వేటు
- నేడు రేపు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పార్లమెంటరీ కమిటీ పర్యటన
- రేణుకాచౌదరి సారథ్యంలో ఏంపీల బృందం రాక
- అడవులు, కాలుష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీపై క్షేత్రస్థాయిలో సమీక్ష

పర్యావరణం, కాలుష్య పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పార్లమెంటరీ బోర్డు కమిటీ జిల్లాలో పర్యటించనుంది. జిల్లాలో అడవులు, కాలుష్య, సైన్స్‌అండ్ టెక్నాలజీని క్షేత్రస్థాయిలో పరిశీలించ నున్నారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి వినతిపత్రాలు, అధికారులతో సమీక్షలు నిర్వహించి వాస్తవ పరిస్థితిపై అధ్యయనం చేసి కేంద్రానికి ఈ బృందం నివేదిక సమర్పించనుంది. జిల్లాలో తొలిసారి పర్యటిస్తున్న ఈ కేంద్ర బృందానికి రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నేతృత్వం వహిస్తున్నారు. ఆది, సోమవారాల్లో ఈ బృందం రెండు జిల్లాల్లో పర్యటించనుంది.



-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

సెంటర్‌స్ప్రెడ్‌లో

కొలువుదీరిన గణనాథులు



'ఆంధ్రజ్యోతి' ఖమ్మం యూనిట్ కార్యాలయంలో కొలువుదీరిన మట్టి గణపతి

మరిన్ని చిత్రాలు : 16వ పేజీలో...

ఆన్‌లైన్ మోసాలపట్ల

అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

3

4 వరకు 'ఎంఆర్'

లక్ష్యం పూర్తవ్వాలి

- ఇప్పటివరకు 81శాతం పూర్తి
- డీఎంహెచ్‌వో కొండలరావు

11

ఆడబిడ్డకు బతుకమ్మ కానుక

- జిల్లాలో 4,48,797 మంది మహిళలకు పండుగ చీరల పంపిణీ
- పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీకి సన్నాహాలు
- ఖమ్మం, వైరాలో గోదాముల ద్వారా సరఫరా

రంజాన్ సందర్భంగా ముస్లింలకు 'తోఫా'.. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు 'గిఫ్ట్'.. ఇచ్చినట్లే హిందూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ 'కానుక' ఇవ్వనుంది. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలోని నాలుగున్నర లక్షల మంది మహిళలకు ఈ చీరలను పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం ఖమ్మం, వైరాల్లో గోదాంలను ఏర్పాటు చేశారు.

-ఖమ్మం కలెక్టరేట్

11



మతసామరస్యాన్ని చాటుతున్న ఆ ముగ్గురు..



కొత్తగూడెం సాంస్కృతికం: ఆ ముగ్గురు యువకులు మూడు మతాలకు చెందినవారు. అయినప్పటికి మత సామరస్యాన్ని చాటుకుంటూ భిన్నత్వంలో ఏకత్వమై నిలిచారు. కులమతాలు వేరైనా సోదర భావాన్ని నింపారు. వారు నివసిస్తున్న ప్రాంతంలో గత ఏడేళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహణలో ఒక్కటవుతారు. భక్తి శ్రద్ధలతో సంస్కృతి, సంప్రదాయాలతో గణనాథుడి పూజలను నిర్వహించడమే కాకుండా ప్రతీఒక్కరికి ఆదర్శమయ్యారు. ఈ మతసామరస్యపు గణపతి నవరాత్రుల ఉత్సవాల వేడుక ఎక్కడోకాదు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్‌కాలనీకి చెందిన ముగ్గురు యువకులు పితాని రమణ(హిందు), వాడిపెల్లి జగరయ్య (క్రిస్టియన్), ఎండీ .షా(ముస్లిం)లు. వీరు ఏటా ఆప్రాంత ప్రజల సహకారంతో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు రంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఐక్యతను చాటుకుంటున్న వీరిని శుక్రవారం చుంచుపల్లి పంచాయితీ సర్పంచ్ బానోతు లక్ష్మీగోవింద్ శాలువాలతో సత్కరించారు.

పిన్‌కోడ్ సమాచారం తెలుసుకుందాం..



బోనకల్: పిన్ అనేది తపాలా సూచిక సంఖ్య. ఈ విధానం భారత తపాలాసంస్థ 1972 ఆగస్టు15న ప్రవేశపెట్టింది. దేశంలో ప్రధాన తపాలా కార్యాలయాలకు నిర్ధిష్టమైన పిన్ నెంబర్‌ను కేటాయించారు. దీని సంఖ్య ఆరు అంకెలతో కూడి ఉంటుంది. పిన్‌కోడులోని మొదటి అంకె తపాలా కార్యాలయం గల ప్రాంతాన్ని, రెండో అంకె ఉప ప్రాంతాన్ని, మూడో అంకె జిల్లాను, అఖరి మూడు అంకెలు వ్యక్తిగత తపాలా కార్యాలయాల సంఖ్యను సూచిస్తాయి. భారత్‌లో తొమ్మిది పిన్‌కోడ్‌ప్రాంతాలున్నాయి. మొదటి ప్రాంతంలో ఢిల్లీ, హర్యాన, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, చండీఘర్‌లు, రెండో ప్రాంతంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు, మూడో ప్రాంతంలో రాజస్థాన్, గుజరాత్, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ, నాల్గో ప్రాంతంలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గోవా, ఐదో ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, యనాంలు, ఆరో ప్రాంతంలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, లక్షద్వీపాలు, ఏడో ప్రాంతంలో పశ్చిమబెంగాల్, ఒడిషా, అసోం, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయ, అండమాన్ ఉన్నాయి. ఎనిమిదో ప్రాంతంలో బిహార్, జార్ఖండ్, తొమ్మిదో ప్రాంతంలో ఆర్మీ, ఫీల్డ్‌పోస్ట్‌ఆఫీసు విభాగాలున్నాయి.

అన్నం వండిపెట్టి

చదువుకున్నా

అంకేసరపు సాంబయ్య, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) , ఖమ్మం



- ఖమ్మం కల్చరల్

'చిన్నతనంలోనే అమ్మచనిపోయింది.. నాల్గోతరగతి నుంచి హాస్టలో ఉండి చదువుకున్నా.. లెక్కల మాస్టారి ఇంట్లో వంట పనులు చేసుకుంటూ.. ఆయన చెప్పిన చదువే నన్నీ స్థాయిలో నిలబెట్టింది.. ఆయన స్ఫూర్తితో నేడు ఇంజనీర్‌గా నిలదొక్కుకున్నా..' అంటూ తన బాల్య స్మృతులను పంచుకున్నారు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) అంకేసరపు సాంబయ్య. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట ఆయన మాటల్లోనే..

బాల్యమంతా హాస్టల్లోనే..!

చిన్నతనంలోనే అమ్మ ఎల్లమ్మ చనిపోవడంతో అన్నీ నాన్నే చూశారు. బాల్యమంతా హాస్టల్లోనే కొనసాగింది. అప్పుడే లెక్కలు మాస్టారు లక్ష్మయ్య చదువులో నా చురుకుతనాన్ని గుర్తించారు. లక్ష్మయ్య సారు బ్రహ్మచారిగా రూంలో ఉండడంతో ఆయన ఇంటికి తరచుగా వెళ్లేవాణ్ని. అయనకు బియ్యం కడిగిపెట్టడం.. వంట చేయడం లాంటి పనులు చేస్తూ సార్‌తో లెక్కలు చెప్పించుకునే వాణ్ని.

తపాలాశాఖలో ఉద్యోగాన్ని వదులుకున్నా..

ఇంటర్మీడియట్ పూర్తవ్వగానే 1982లోనే తపాలాశాఖలో ఉద్యోగం వచ్చింది. అప్పట్లో టైపింగ్‌లోయర్ హైయ్యర్ పాసవ్వడంతో ఉద్యోగం వచ్చింది. కానీ మాస్టారు సలహా మేరకు ఎంసెట్ రాశా. మంచి ర్యాంకు లభించడంతో జేఎన్టీయూ హైదరాబాద్‌లో సీటు వచ్చింది.

ఒక పూట భోజనం మానేసిన రోజులు..

రూ.100 కోసం ఒక పూట భోజనం మానేసిన సంఘటనలు ఉన్నాయి. ఇంజనీరింగ్ చదివేటప్పుడు జేఎన్టీయూలో హాస్టల్లో చికెన్, మటన్‌తో భోజనాన్ని పెట్టేవారు. ఇంటికి రావాలన్న చిల్లిగవ్వ కూడా ఉండేది కాదు.. ఒక పూట భోజనాన్ని మానేస్తే వాళ్లు రూ 100 నుంచి రూ150 ఇచ్చేవారు.. ఆ డబ్బులతో ఖర్చులకు వాడుకునే వాణ్ని.

పిల్లలను తీర్చిదిద్దింది నా భార్యే

మన్యంలో ఉద్యోగంతో నిత్యం బిజీగా ఉండేవాణ్ని. ఇద్దరు పిల్లల బాధ్యత నా భార్య సుజాత చూసుకునేది. ఆమె బీకాం ఇంగ్లీష్‌మీడియం చదువుకుంది. పిల్లలు డాక్టర్ చదువుతున్నారు. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో వాస్తవానికి నేను సివిల్స్ రాద్దామని అనుకున్నా కానీ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగం నాకు అనివార్యం అయ్యింది.



భవనం పైభాగంలో పండించిన వంకాయలు



ఇటుకతో నిర్మించిన నర్సరీల్లో దానిమ్మ, గోంగూర మొక్కలు



పలురకాల పూలు ఇతర మొక్కలు

ప్రజావైద్యుడు..

పర్యావరణ ప్రేమికుడు

రెండేళ్లుగా ఉద్యాన మొక్కల పెంపకం

ఇంటిపైభాగాన్ని సుందరవనంగా తీర్చిదిద్దిన డాక్టర్ డి.కోటయ్య

నాలుగున్నర దశాబ్దాల నుంచి ప్రజావైద్యునిగా ఆయన వైరా ప్రాంతానికి సుపరిచితుడు. వైద్యుడిగానేకాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు కృషిచేస్తున్నారు. ఖాళీగా ఉన్న తన భవన పైభాగాన్ని వృథాగా ఉండనివ్వకుండా హరితనందనంగా మార్చారు. సేంద్రియ ఎరువులతో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. అంతేకాకుండా పలురకాల పండ్ల మొక్కలు, రకరకాల పూలమొక్కలను పెంచుతున్నారు. హరితహారం ఇతరత్రా కార్యక్రమాలను పాలకులు ప్రచార ఆర్భాటాలతో నిర్వహిస్తుండగా ఆయన మాత్రం వాటన్నింటికీ దూరంగా సమాజంలో తనవంతుగా పర్యావరణ ప్రేమికుడిగా మారారు. ఆయనే ప్రముఖ వైద్యుడు డాక్టర్ డి.కోటయ్య

- వైరా

వైరా విశాల సహకార పరపతి సంఘం పక్కనే ఉన్న తన శారదా నర్సింగ్‌హోమ్ భవన పైభాగంలోని ఖాళీ ప్రదేశం మొత్తాన్ని హరితనందనంగా తీర్చిదిద్దారు కోటయ్య. రెండు సంవత్సరాల నుంచి ఆయన మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వైద్యుడిగా ఓవైపున ప్రజలకు సేవలందిస్తూనే ఖాళీ సమయంలో మొక్కల మధ్యనే గడుపుతున్నారు. బత్తాయి, ద్రాక్ష, వాటర్‌ఆపిల్, సపోట, మామిడి, బొప్పాయి, పనస, సీతాఫలం, దానిమ్మ, యాపిల్, పుచ్చ, నిమ్మకాయ వంటి పండ్ల మొక్కలను పెంచుతున్నారు. వంకాయ, మిర్చి, మునగ, దోస, బీరకాయ, పొట్లకాయ, కాకరకాయ, బచ్చలకూర, గోంగూర, గంగుబాయికూర, తోటకూర వంటి కాయగూరలు, ఆకుకూరలు పెంచుతున్నారు. గులాబి, మందారం, కాగితపు పూలు, చామంతి వంటి పూలమొక్కలు కూడా ఇక్కడ ప్రత్యేకంగా పెంచుతున్నారు.



డాక్టర్ కోటయ్య

300ల రకాలు

పండ్లు, కాయగూరలు, పూలమొక్కలు మొత్తం కలిపి 250నుంచి300కుపైగా మొక్కలను భవనం పైభాగంలో పెంచుతున్నారు. ఈ మొక్కల పెంపకం కోసం భవనం పైభాగంలో ఇటుకలతో సిమెంట్‌తొట్లు నిర్మించారు. వాటిలో మట్టిపోసి మొక్కలు పెంచుతున్నారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులను దరిచేరనివ్వకుండా కేవలం సేంద్రియ ఎరువులను మాత్రమే ఉపయోగిస్తున్నారు.



భవనం పైభాగంలో కుండీల్లో పెంచుతున్న వివిధ రకాల పూలమొక్కలు

సేంద్రియ సాగు

దాదాపు రూ.రెండులక్షలకుపైగా ఖర్చుచేసి ఇటుకలతో నిర్మించిన సిమెంట్ నర్సరీలు, పూలకుండీల్లో మొక్కలను పసిపాపల్లా సాకుతున్నారు. ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం మోటారు ద్వారా నీళ్లు పడుతున్నారు. గత ఏడాది నుంచి ఈ భవనం పైభాగంలో సేంద్రియ ఎరువులతో పండించిన వంకాయ ఇతర కాయగూరలను, ఆకుకూరలను తాము ఆహారంగా తీసుకుంటున్నామని బయట కూరగాయలు, ఆకుకూరలు కొనాల్సిన అవసరం లేకుండాపోయిందని డాక్టర్ కోటయ్య తెలిపారు. వైద్యవృత్తితోపాటు చిన్ననాటి నుంచే మొక్కలు పెంచటం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ మొక్కల పెంపకంలో ఎంతో సంతృప్తి ఉందని ప్రతీఒక్కరూ ఖాళీస్థలాలు లేవనో మరేదో కారణం చెప్పకుండా ఇళ్లపైనున్న ఖాళీప్రదేశంలో మొక్కలు పెంచుకోవచ్చని సూచించారు.



బత్తాయి మొక్కను పరిశీలిస్తున్న కోటయ్య

మినీ లోకం



ఆన్‌లైన్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం క్రైం: ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ సూచించారు.. కమిషనరేట్‌లోని సైబర్‌క్రైం వ్యవస్థను ఆయన శనివారం పరిశీలించారు.. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖమ్మం సైబర్‌క్రైం వ్యవస్థను పటిష్టం చేస్తున్నట్లు చెప్పారు.. సత్తుపల్లిలో ఒక వ్యక్తి శుక్రవారం ఆన్‌లైన్ మోసంబారిన పడగా సైబర్ క్రైం సమర్ధవంతంగా పనిచేసి, పోయినడబ్బును వెనక్కురాబట్టినట్లు తెలిపారు.. అయితే అన్నిసార్లు ఇలా సాధ్యపడకపోవచ్చన్నారు.. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి బ్యాంకు సమాచారం అడిగితే చెప్పవద్దని సూచించారు. బ్యాంకు ఖాతానెంబర్లు, ఏటీఎం పిన్‌నెంబర్లను తెలుసుకొని ఆన్‌లైన్‌లో డబ్బును డ్రాచేస్తారన్నారు.. ఖాతాల నుంచి కాజేసిన డబ్బును మోసగాళ్లు బ్యాంకు ఖాతాలకు కాక వారి ఈవ్యాలెట్‌లకు జమచేసుకొని వాటి ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌లు చేస్తారన్నారు.. బ్యాంకు ఖాతాల నుండి ఈతరహాలో ఎవరైనా డబ్బు పోగొట్టు కొంటే వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించి ఫిర్యాదు చేయటంతోపాటు సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకుచెక్ పెట్టే విధంగా సైబర్ క్రైం వ్యవస్థను పటిష్టం చేస్తున్నట్లు వివరించారు.


సైబర్ క్రైం నియంత్రణ వ్యవస్థను పరిశీలిస్తున్న సీపీ

లాభాల్లో ఖమ్మం రీజియన్ రెండోస్థానం

● ఆర్టీసీ ఖమ్మం డివిజనల్ మేనేజర్ జగన్

ఏన్కూరు: తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లాభాల్లో రెండోస్థానంలో ఉందని ఖమ్మం డివిజనల్ మేనేజర్ జగన్ అన్నారు. శనివారం ఆయన ఏన్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలల కాలంలో రూ.ఐదున్నరకోట్లు లాభాలు ఉన్నాయని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమమే లక్ష్యంగా ఆర్టీసీ పలు సౌకర్యాలు ఏర్పాటుచేస్తుందని తెలిపారు. ఖమ్మం నుంచి భద్రాచలం, ఖమ్మం నుంచి సూర్యాపేట, ఖమ్మం నుంచి కోదాడ, ఇల్లెందు నుంచి కొత్తగూడెం, భద్రాచలం నుంచి వెంకటాపురం రూట్లలో ప్రతిరోజూ ఉదయం ఆరుగంటల నుంచి పదిన్నరగంటల మధ్య బస్‌స్టేజీల్లో బస్సులు ఆపి ప్రయాణికులను పిలిచి ఎక్కించుకుంటున్నట్లు తెలిపారు. కండక్టర్లు, డ్రైవర్లకు మధ్య సమన్వయం మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బస్సులు వేగంగా నడిపి ప్రమాదాలకు కారకులు కాకుండా డ్రైవర్లకు డ్రైవింగ్‌లో మరింత మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నైపుణ్యం పెంచేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం సమయానుకూలంగా అవసరమైతే అదనంగా బస్సులు నడుపుతామన్నారు. ఉచిత బస్‌పాసుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషిచేస్తామన్నారు. డయల్ యువర్ డీఎం ద్వారా ప్రయాణీకుల సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ శ్రీకృష్ణ, మధిర డిపోమేనేజర్ శ్రీహర్ష, పర్సనల్ ఆఫీసర్ నగేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఖమ్మం డివిజనల్ మేనేజర్ జగన్

సాగర్ ఆయకట్టు పరిరక్షణకు 28న ధర్నా: పోతినేని

బైపాస్‌రోడ్డు: నాగార్జునసాగర్ ఆయకట్టును రక్షించాలని ఈనెల 28న ఖమ్మం, నల్గొండ జిల్లాల సీపీఎం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో ధర్నా నిర్వహించనున్నట్టు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. శనివారం ఖమ్మంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ వ్యవసాయ రంగానికి కీలకమైందని అన్నారు. జిల్లాలోని 21 మండలాల్లో 16 మండలాలు సాగర్ ఆయకట్టు కిందనే ఉన్నాయని, నాలుగింట మూడో వంతు భూమి సాగవుతుందని అన్నారు. ప్రస్తుతం సాగర్ డీస్టోరేజీకి చేరిందని దీంతో ఆయకట్టులోని సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జిల్లాలోని సాగర్ ఆయకట్టు కింద 2,50,744 ఎకరాలు, నల్గొండ జిల్లాలోని మూడు లక్షల 50వేల ఎకరాలు సాగవుతాయని ఆ భూములన్నీ ప్రశ్నార్థకంగా మారాయన్నారు. సాగర్ నీటివిషయంలో సీఎం, మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర, కర్ణాటకలో వరదలు వచ్చి ఆల్మట్టి వరద నీరుచేరుకుంటుందని ప్రాజెక్టులకు, పవర్ ప్లాంట్‌కు ఈ నీటిని వినియోగిస్తున్నారన్నారు. దీంతో సాగర్‌కు జలాలురాని పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. నీటి విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, మంత్రులు కానీ, సీఎం కానీ కర్నాటక రాష్ట్రంతో మాట్లాడటం లేదన్నారు. నీటి కేటాయింపుల్లో దామాషా ప్రకారం ఎగువ రాష్ట్రాల నీరు నాలుగు లిఫ్టులుగా వాడుతున్నారని, దీంతో ఖమ్మం, నల్గొండ జిల్లాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని, వెంటనే 16 టీఎంసీల నీటిని విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషంపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రావు

నిస్వార్థ సేవలకే పారాలీగల్ వలంటీర్లు

సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్

ఖమ్మం లీగల్: న్యాయసేవాసంస్థలకు సమాజంలోని న్యాయార్థులకు మధ్య నిస్వార్థ సేవ అందించేందుకు పారా లీగల్ వలంటీర్లు కృషిచేయాలని ఖమ్మం జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి - సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం మహిళా సంఘాల వారికి పారాలీగల్ వలంటీర్ల విధులను, న్యాయసేవాసంస్థ ఉద్దేశ్యాలను వివిధ చట్టాలను గురించి వివరించారు. చట్టాల అవసరం ఉన్న వారు సమాజంలో ఎందరో ఏమి చేయాలో తోచని స్థితిలో ఉన్నారని, వీరిని న్యాయసేవాసంస్థల వైపు నడిపించే ప్రధానోద్దేశ్యంతోనే పారాలీగల్ వలంటీర్లు పనిచేస్తారని తెలిపారు. పారా లీగల్ వలంటీర్లు పూర్తిగా ఉచిత సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. న్యాయ సేవా సంస్థలు అందించే సేవలను వివరిస్తూ న్యాయసహాయం, లోక్‌అదాలత్, న్యాయ చైతన్య సదస్సులను గురించి వివరించారు. వినియోగదారుల హక్కులను వివరించారు. న్యాయవాదుల సంఘ ఉపాధ్యక్షుడు ఆర్.సుధీర్‌సింగ్, న్యాయవాది పంబా వెంకయ్య, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

కల్లూరు: కల్లూరులోని విజ్ఞాన్ పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ఈ ఏడాదికి సంబంధించి అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు అధ్యయనకేంద్రం కో ఆర్డినేటర్ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. సెప్టెంబర్ 4వతేదీలోగా పైకోర్సులకు సంబంధించి అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు వివరించారు. ఇంటర్‌లో కేవలం ఐదు సబ్జెక్టులు ఒకే సంవత్సరంలో పూర్తవుతుందని పేర్కొన్నారు. వివరాలకు 9985835115, 9951597274లో సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.

విఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు

- ఉత్సవాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- మండపాల వద్ద ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సత్తుపల్లి రూరల్: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని కోదండరామాలయ ఆవరణలో వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్, సత్తుపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం ప్రారంభించారు. సరస్వతి ఆలయం ఎదుట చేసిన లంబోదరున్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మసీదు రోడ్‌లో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో రైతు గణపతి క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కృష్ణ మందిరం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి ఆలయం ఎదుట ఉన్న గణనాథున్ని శనివారం జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత దర్శించుకున్నారు. సత్తుపల్లి మండలం బి.గంగారం బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు.




సత్తుపల్లి లో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర, అన్నదానం దృశ్యం

కల్లూరులో: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా కల్లూరు మండంలంలోని పలు గ్రామాల్లో వాడవాడలా గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం గణనాథులను ప్రతిష్ఠించి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నారాయణపురంలో ప్రారంభమైన గణేష్ ఉత్సవాల్లో ఎంపీ పొంగులేటి పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించారు. కల్లూరులోని మధిర రహదారివైపున ప్రారంభమైన గణేష్ ఉత్సవాల్లో సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో జిల్లా ఆర్యవైశ్య రాజకీయ విభాగం ఛైర్మన్ పసుమర్తి చంద్రరావు, మాజీ సర్పంచి పసుమర్తి పద్మావతి, కమిటీ సభ్యులు కుంచాల దుర్గారావు, తిరుపతి బిక్షం, కుంచాల గురువయ్య, రాచమళ్ల నాగేశ్వరరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో: వినాయకచతుర్థశి సందర్భంగా శుక్రవారం పెనుబల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్లతో పాటు పలు వీధుల్లో వినాయకుని విగ్రహాలు ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద సత్తుపల్లి రూరల్ సీఐ మడత రమేష్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

తల్లాడలో: తల్లాడ మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో వాడవాడలా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. అన్నిగ్రామాల్లో గణేష్ సందడి నెలకొంది. నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. వినాయకచవితిని ఇళ్లల్లో కూడా ఘనంగా నిర్వహించారు. నూతనకల్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణహితం కోరుతూ మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు.



గంగారం బెటాలియన్‌లో పూజలు చేస్తున్న కమాండెంట్ రాంప్రకాష్



మసీదు రోడ్డులో ఏర్పాటుచేసిన గణనాథుడు






రైతు గణపతి క్షేత్రం, నారాయణపురంలో పూజలు చేస్తున్న ఎంపీ పొంగులేటి, పెనుబల్లిలో పూజలు చేస్తున్న సత్తుపల్లి రూరల్ సీఐ రమేష్ దంపతులు, మిట్టపల్లిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిలో ఆన్‌లైన్ మోసం

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలం కొమ్మేపల్లిలో శుక్రవారం ఆన్‌లైన్ మోసం వెలుగుచూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎస్కే సాహెబ్ తన కూతురు మైబూబీ అకౌంట్‌లో ఇటీవల డబ్బులు వేశాడు. శుక్రవారం మైబూబీకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌చేసి తాను బ్యాంకు నుంచి మేనేజర్‌ను మాట్లాడుతున్నానని, మీ ఖాతా బ్లాక్ అయిందని పిన్ నంబర్, ఇతరవివరాలు చెబితే సరిచేస్తామని చెప్పడంతో ఆమె అన్ని వివరాలు చెప్పింది. వివరాలు చెప్పిన కొద్ది నిమిషాల్లోనే ఖాతా నుంచి రూ.80 వేలు విత్‌డ్రా అయినట్టు మెస్సేజ్ వచ్చింది. దీంతో సత్తుపల్లి సీఐ వెంకటనర్సయ్యకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లలందరికీ టీకాలు వేయించాలి: అదనపు డీఎంహెచ్‌వో

సత్తుపల్లి రూరల్: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను తొమ్మిది నెలలనుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణంలోని జలగంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలందరికీ తప్పకుండా వేయించాలన్నారు. ఈవ్యాక్సిన్‌ను వేయించడంవల్ల ఎన్నో భయంకర వ్యాధులు సంక్రమించకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం బి.నిర్మల కుమారి, వైద్య సిబ్బంది రాజా, అంగన్‌వాడీ టీచర్ టి.రామేశ్వరి, ఆయా ఎం.లక్ష్మి, ఆశావర్కర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో: స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. యూనివర్సల్ విద్యాలయంలోని విద్యార్థులందరికీ ఎంఆర్ వ్యాక్సినేషన్ వేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మోతియా, సూపర్‌వైజర్ రత్నకుమార్, హెచ్‌వీఎన్ కనకదుర్గ, కరస్పాండెంట్ టీకె ప్రసన్నన్, ప్రధానోపాధ్యాయురాలు మేరీ సోఫియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో

రేషన్ బియ్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకొన్న ఆటో

సత్తుపల్లి రూరల్: ఆటోలో తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం సత్తుపల్లి పోలీసులు పట్టుకున్నారు. సత్తుపల్లి సీఐ ఎం.వెంకటనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం. జూలూరుపాడు మండలం నుంచి ప్యాసింజర్ ఆటోలో కూరగాయల మధ్యలో బియ్యాన్ని ఉంచి తరలిస్తున్నారని సమాచారం అందడంతో సోదాచెయ్యగా ఐదు క్వింటాళ్ల బియ్యం దొరికాయి. ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌తోపాటు ఇద్దరిని అదుపులోకి తీసుకుని, సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించారు.

‘బైపాస్’ నిర్మాణానికి కృషి: ఎంపీ పొంగులేటి

కల్లూరు: జిల్లాలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండలకేంద్రాలను అనుసంధానం చేస్తూ బైపాస్ రహదారుల నిర్మాణాలకు తమవంతుగా కృషిచేస్తామని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మంత్రి తుమ్మల, తాను సమన్వయంతో వ్యవహరిస్తూ ఖమ్మం-అశ్వారావుపేట మధ్యన గల వైరా, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, అశ్వారావుపేట వరకు మండల కేంద్రాల్లో బైపాస్ రహదారుల నిర్మాణాలకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామన్నారు. ఈ ప్రాంత ప్రజానీకం జీవనోపాధిని కోల్పోతామనే అపనమ్మకంతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని, బైపాస్ రహదారిని ఖచ్చితంగా నిర్మిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, కీసర వెంకటేశ్వరెడ్డి, మేకల కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు వేముకృష్ణ; భరోతు రాములు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎంపీ పొంగులేటి

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	జయ జానకీ నాయక
• శ్రీబాలాజీ	అర్జున్‌రెడ్డి
• సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	వివేకం

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

అనాథలు, రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

తల్లాడ: ప్రముఖ సంఘసేవకురాలు భారతరత్న మదర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకలను తల్లాడ మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తల్లాడలో మదర్ ప్రేయర్ ఫైండేషన్, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, జడ్పీటీసీ సభ్యుడు మూకర ప్రసాద్, ఎంఈవో ఎన్.దామోదర్‌ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ మోతియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌ప్రేయర్ పౌండేషన్ వ్యవస్థాపకులు వీఎల్.బాబూరావు, మేరీరాణి, ప్రోగ్రాం కన్వీనర్ జె.విజయదాసు, కార్యదర్శులు వి.ప్రభాకర్, బి.సుందర్‌రావు, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్, ఐడియా సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గిదేవర అజయ్‌కుమార్, గాదె కృష్ణారావు, దాసరి కృష్ణారావు, అద్దంకి గోపాలకృష్ణ, చిల్డ్రన్ గిఫ్ట్ హోమ్ బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.




తల్లాడ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ
నారాయణపురం లూర్ధుమాత ఉన్నత పాఠశాలలో అనాథలకు పండ్లు పంపిణీ

సెప్టెంబర్ ఒకటి పింఛన్ విద్రోహదినంగా పాటించాలి

ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మధిర: సెప్టెంబర్ ఒకటోతేదీ సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినమని, ఆరోజును పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పీవీఆర్‌కె ప్రసాదరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీవీఎం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. ఒకటోతేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు భారీగా తరలిరావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.ఆంజనేయులు, నాయకులు నాగూర్‌వలి, లక్ష్మణ్‌రావు, వినోదరావు, నాగూల్‌మీరా, నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణ, టీవీ, ఇబ్రహీం, రమేష్, రామారావు, చంద్రశేఖర్, సాధు సమాధానం, శ్రీరాం, సురేష్, జగదీష్, కృష్ణయ్య, సంగమేశ్వరరావు పాల్గొన్నారు.

కారేపల్లిలో: సీపీఎస్ రద్దును నిరసిస్తూ ఒకటో తేదీన జరగనున్న సమ్మెలో అన్ని ఉపాధ్యాయసంఘాల ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. శనివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పలు సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

తినుబండారాల కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడి

కల్లూరు: కల్లూరులోని పుల్లయ్యబంజర వీధివైపున గల తినుబండారాల కేంద్రంపై శనివారం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఆకేంద్రంలో తయారవుతున్న తినుబండారాల రకాలను పరిశీలించారు. వాటి శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ఖమ్మం ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపనున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సదా నిరంజన్, ఎస్ఐ కరుణాకర్, స్థానిక ఎస్ఐ పవన్‌కుమార్ పాల్గొన్నారు.



తినుబండారాల కేంద్రంలో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

దేవీశరన్నవరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

సత్తుపల్లి రూరల్: శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పట్టణంలోని శ్రీగాయత్రి శ్రీలలితా సహిత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 21 నుంచి ప్రారంభంకానున్న దేవీశరన్నరాత్రుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో కుంకుమపూజలు, అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో నగరపంచాయితీ చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు, వైస్ చైర్మన్ కొత్తూరు ఉమమహేశ్వరరావు, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గడిపల్లి కవిత

ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి గడువు పొడగింపు

మధిర: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017-18సంవత్సరానికిగాను డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా సెప్టెంబర్ ఏడువరకు గడువు పొడగించినట్లు అధ్యయనకేంద్రం సమన్వయకర్త బి.లలితబాబు తెలిపారు. ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 7382929694ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్

మధిర రూరల్: మధిర మండలం కృష్ణాపురం గ్రామంలోని యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ఎంఆర్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి రామారావు, హెచ్ఎం కెనడీ, వైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ, భాస్కర్‌రావు, సుజాత, కృష్ణకుమారి, రాధిక, సునీత పాల్గొన్నారు.

కిసాన్‌ఖేత్ మజ్దూర్ సంఘ్ చైర్మన్‌గా అప్పారావు

కొణిజర్ల: కొణిజర్ల మండల కాంగ్రెస్ కిసాన్‌ఖేత్ మజ్దూర్ సంఘ్ చైర్మన్‌గా మండలపరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన వినుకొండ అప్పారావును నియమించారు. ఈమేరకు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అప్పారావు కొణిజర్లలో మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ మండల, జిల్లా, రాష్ట్రనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జట్ల శ్రీను, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలపై ప్రభుత్వాల వివక్ష: ఐద్వా

ఎర్రుపాలెం: మండలపరిధిలోని భీమవరం గ్రామంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం ఐద్వా మహిళలు మండల మహాసభను నిర్వహంచారు. ఈసందర్భంగా జిల్లా మహళా అధ్యక్ష, ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి, బండి పద్మ మాట్లాడుతూ మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయని అన్నారు. ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన ఏఒక్కహామీ నెరవెర్చకపోవడం మాశాపమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులుగా రామిశెట్టి రేణుక అనుమెలు ఉషాకిరణ్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈకార్యక్రమంలో అనుమొలు ఉద్దండు, దివ్వెల వీరయ్య, మెరుగు రమణషేక్ సాదాఖాన్ సుజాత గోవర్దన ఇమెలమ్మ, తోట లక్ష్మి పాల్గొన్నారు.

'ఆళ్లపాడు అంకురాలు' కవితాపుస్తకం ఆవిష్కరణ

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు ఉన్నతపాఠశాలలో శనివారం 'ఆళ్లపాడు అంకురాలు కవితాపుస్తకాలను' ప్రముఖ కవులు జమదగ్ని, వెంకటయ్య, రమేష్, లెనిన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న సునంద టీచర్ పిల్లలతో కవితలను రాయించి వాటిని అచ్చువేయించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరావు, యాదవసంఘ జిల్లా నాయకుడు కూరాకుల నాగభూషణం, ఎస్ఎంసీ చైర్మన్ సైదాబీ, మరీదు బరకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కవితా పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కవులు

డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ: తప్పిన ముప్పు

ఏన్కూరు: ఏన్కూరులో ఏర్పాటుచేసిన డివైడర్ ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. శుక్రవారం అర్ధరాత్రి పాల్వంచ వైపు నుంచి జగ్గయ్యపేట వైపు వెళ్తున్న బూడిద లోడ్ లారీ ఏన్కూరులోని డివైడర్‌ను ఢీకొట్టి పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకపోయినప్పటికీ లారీ ముందు భాగం దెబ్బతిన్నది. గతంలోనూ ఇటువంటి ప్రమాదాలు జరిగాయి. అయినప్పటికీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయకపోవడం గమనార్హం

గులాబీ పురుగుల నివారణకు ట్రాప్‌లు

బోనకల్: పత్తిపొలాల్లో గులాబీ పురుగుల నివారణే మార్గంగా ట్రాప్‌లను ఏర్పాటుచేస్తున్నామని జేడీఏ విజయనిర్మల తెలిపారు. బోనకల్‌లోని మోర్ల నర్సింహారావు పత్తిపొలంలో శనివారం లింగాకర్షణ బుట్టలను ఏర్పాటుచేశారు. నివారణకు మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏడీఏ బాబురావు, భాస్కర్, వాహిని, సౌజన్య, రజిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి: సీపీఎం

వైరా: సాగర్ ఆయకట్టు పరిరక్షణ, కృష్ణా జలాల కేటాయింపుల కోసం ఈనెల 28న నాగార్జున్‌సాగర్ డ్యాం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మహాధర్నాలో రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బోడేపూడి వీరభద్రం అధ్యక్షతన శనివారం వైరాలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. సాగర్‌డ్యాం ఆయకట్టు భవిష్యత్ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎగువ రాష్ట్రాలు జలదోపిడీకి పాల్పడుతున్నాయని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమష్టిగా కేంద్రజలసంఘంపై పోరాటం చేసి సాగర్‌జలాలు రాబట్టాలని డిమాండ్‌చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు బొంతు రాంబాబు ప్రసంగించారు. ఎంపీపీ బొంతు సమత, సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు కొణిధన కోటేశ్వరరావు, తుమ్మల జాన్‌పాపయ్య, కొప్పుల వెంకటేశ్వరరావు, సుంకర ఉదయభాస్కర్, వీసీ.సత్యనారాయణ, వెంకటనారాయణ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పొన్నం వెంకటేశ్వరరావు

మంగతాయారుకు ప్రముఖుల నివాళులు

కల్లూరు: కల్లూరులో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రతినిధి దోసపాటి మంగతాయారు సంతాప సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఘనంగా నివాళి అర్పించారు. దోసపాటి నివాస గృహంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు కాటమనేని వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు గొర్రెపాటి రాధయ్య, బోబోలు లక్ష్మణ్‌రావు, జిల్లా ఆర్యవైశ్య రాజకీయ విభాగం చైర్మన్ పసుమర్తి చంద్రరావు, టీఆర్‌ఎస్ నాయకులు లక్కినేని రఘు, కీసర వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి భరోతు సుజాత, ఆర్య వైశ్య ప్రముఖులు కొప్పు రావూరి ఆంజనేయులు, చారుగుళ్ల అచ్యుత, నంబునూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మంగతాయారు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

ఆగస్టులో అంతంత మాత్రమే

- 272 మిమీ కురవాల్సి ఉండగా
- కురిసింది 203 మిమీ మాత్రమే
- సాగర్‌ఆయకట్టుకు నీటి విడుదలలేనట్లే....?

ఖమ్మం కలెక్టరేట్: ఆగస్టు నెలలో వాస్తవంగా ఉరుములు.. మెరుపులు.. కుండపోతగా వర్షం కురవాల్సిన వర్షం ఈ ఏడాది నామమాత్రంగా ఉంది. ఓ మోస్తారు వర్షపాతం తప్ప, భారీ వర్షాలు ఎక్కడా నమోదు కాకపోవడంతో పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో ఈసీజన్‌లో జూలై 1నుంచి ఆగస్టు 26నాటికి 484.2 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు407.1మిల్లీమీటర్లే కురిసినట్లు అధికార గణాంకాలున్నాయి. గతేడాది ఆగస్టులో 276 మిల్లీమీటరలకు గాను 208.5మిల్లీమీటర్లు కురిసింది. ఈఏడాది ఆగస్టు నెలలో 212 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా కేవలం 204.1 మిల్లీమీటర్లే కురిసింది.గతేడాదితో పోల్చితే ఈఏడాది కూడా లోటుగానే వర్షపాతం నమోదయ్యింది. ఇప్పటి వరకు ఆగస్టు నెలలో కేవలం తొమ్మిది రోజులు మాత్రమే వర్షం కురిసింది. ఈ ఏడాది జిల్లాలో సత్తుపల్లి, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదవ్వగా, వైరాలో అత్యల్పవర్షపాతం నమోదయ్యింది. మిగిలిన 17మండలాల్లో సాధారణ వర్షపాతం (సమృద్ధిగా వర్షాలు) కురిశాయి. దీంతో జిల్లాలో పంటల పరిస్థితి అనుకున్నంత ఆశాజనకంగా లేదు.

రైతులకు ప్రత్యామ్నాయమే...?

ఈ ఏడాదీ సాగర్‌ఆయకట్టు రైతాంగానికి ప్రతాయమ్నాయమే శరణ్యంకానుంది. జిల్లాలో 4.45లక్షల హెక్టార్లలో సాగర్‌ఆయకట్టు ఉంది.మొత్తం16 మండలాల్లోనూ పొలాలు మరుభూములుగా దర్శనమిస్తున్నాయి. ఆగస్టు నెలాఖరు నాటికి కురిసే వర్షానికి నాట్లకు సిద్దమయ్యేవారు. ఈలోగా సాగర్ జలాలు రావడంతో వరిసాగు ముమ్మరంగా నడిచేది. అయితే ఇప్పటి వరకు వరికి సరిపోను వర్షమే కురవక పోవడంతో ప్రశ్నార్థకంగా మారింది. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటిమట్టం డెడ్‌స్టోరేజీకి చేరుకుంది. దీంతో సాగర్‌జలాల విడుదల లేనట్లేనని స్పష్టం అవుతుంది. కనీసం తాగు నీటి అవ సరాలకు కూడాఅంతంతమాత్రంగానే ఉన్నట్లు అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో పంటలకు సాగర్‌జలాలు విడదల దాదాపు మృగ్యంగానే కనిపిస్తుంది. అయితే సెప్టెంబర్‌లో కురిసే వర్షాలు కాస్త ఆదుకుంటాయేమోనని జిల్లా రైతులు నిరీక్షిస్తున్నారు. 20మండలాల్లో వర్షంగత రెండు రోజులుగా చవితి ముసురు కురుస్తోంది. జిల్లాలో 9.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. జిల్లాలో 20 మండలాల్లో శనివారం వర్షం కురిసింది. ఎర్రుపాలెంలో మాత్రం వర్షం కురవలేదు. అత్యధికంగా కొణిజర్ల, తిరుమలాయపాలెంలో కురిసింది. కొణిజర్లలో 2.6 సెంటీ మీటర్లు, తిరుమలాయపాలెంలో 2.5సెంటీమీటర్ల వర్షం కురిసింది. అత్యల్పంగా ఏన్కూరులో 0.8మిల్లీమీటర్లు కురిసింది.

మొద్దులగూడెంలో డెంగ్యూ కేసు

జూలూరుపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని అనంతారం పంచాయతీ పరిధిలోని మొద్దుల గూడెం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైంది. గ్రామానికి చెందిన గుంపెన రామస్వామి జ్వరంతో బాధప డుతున్నాడు. వైద్యచికిత్సకు కొత్త గూడెం ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరం సోకినట్లు నిర్ధారించారు.ఇదే ఆసుపత్రిలో మూడు రోజులు చికిత్స పొందాడు. ఆరోగ్య పరిస్థితి మెరుగు పడడంతో రామస్వామిని వైద్యులు ఇంటికి పంపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో మరికొంతమంది విషజ్వరాలతో బాధపడుతున్నారు. డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం మొద్దులగూడెం పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జ్వర పీడితల నుంచి రక్త నమూనాలను సేకరించి మందులను అందజేశారు. ఎంపీడీవో బి.భారతి గ్రామంలో పర్యటించారు. డ్రెయిన్లలో పూడికతీత పనులను చేయించారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరి మృతి

- ఆసుపాక-నందిపాడు మధ్య మూడు ఘటనలు
- కారు, లారీ బోల్తాతో మరో ఆరుగురికి గాయాలు

ఒకేప్రాంతంలో జరిగిన మూడు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో శనివారం జరిగింది. ఈ మూడు ప్రమాదాలు నందిపాడు-ఆసుపాక గ్రామాల మధ్య నాలుగు కిలోమీటర్ల పరిధిలోనే జరగటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బాధితులంతా ఆంధ్రపదేశ్ రాష్ట్రానికి చెందిన వారు..



సత్యవర్ధన్ మృతదేహం, చికిత్స పొందుతున్న సుజాత, విలపిస్తున్న ప్రసన్న

అశ్వారావుపేట రూరల్/టౌన్: ద్విచక్రవాహనం అదుపు తప్పటంతో ఓ యువకుడు మృతి చెందాడు. తల్లి పరిస్థితి విషమంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుక్కునూరు మండలం సీతానగరం గ్రామానికి చెందిన బద్దెపాటి సుజాత, ఆమె కుమారుడు సత్యవర్ధన్ టీనర్సాపురం మండలంలో కూతురు ప్రసన్నను చూసేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ప్రసన్న గర్భవతి కావటంతో నాలుగు రోజుల కితం సత్యవర్ధన్ చూసి వచ్చాడు. తల్లి సుజాత కూడా కూతురును చూడాలని కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. నందిపాడు దాటిన తరువాత కూతురుతో మాట్లాడుతున్నారు. సత్యవర్ధన్ వాహనం నడుపుతుండగా తల్లి సుజాత కూతురుతో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఇదే సమయంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. ఈఘటనలో ఫోన్ ఆగిపోవటంతో కంగారుపడిన ప్రసన్న మరోసారి ఫోన్‌చేయగా అటుగా వెళుతున్న వ్యక్తులు ప్రమాదం జరిగినట్లు చెప్పారు. స్థానికులు సుజాత, సత్యవర్ధన్‌ను 108ద్వారా అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సత్యవర్ధన్ ప్రాణాలు విడిచాడు. తల్లి సుజాత పరిస్థితి విషమంగా మారింది. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. సోదరుడు మరణంతో చెల్లెలు ప్రసన్న రోదనలు మిన్నంటాయి. సంఘటన స్థలాన్ని సీఐ రవికుమార్, ఏఎస్ఐ శంకరరావు సందర్శించి, కేసు నమోదు చేశారు.

భద్రాచలం ఆలయానికి వెళుతూ మరికొందరికి గాయాలు

భద్రాచలం రాముడి దర్శనానికి వెళుతున్న ఓ కుటుంబం స్వల్పగాయాలతో బయటపడ్డారు. విజయవాడకు చెందిన యార్లగడ్డ ఏడుకొండలు, అతని భార్య విజయలక్ష్మి, కుమారుడు గణేశ్ కారులో విజయవాడ నుంచి భద్రాచలం వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసుపాక దాటిన తరువాత మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టటంతో ఈఘటన జరిగింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా ఏడుకొండలు, విజయలక్ష్మి,గణేశ్, కారు డ్రైవర్ యార్లగడ్డ సుధాకర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. మరోప్రమాదంలో భద్రాచలం నుంచి రాజమండ్రి వైపుకు వెళుతున్న లారీ నందిపాడు సమీపంలో బోల్తా పడగా డ్రైవర్,క్లీనర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి.

యువకుడిపై దాడి.. చికిత్స పొందుతూ మృతి

రఘునాథపాలెం:దాడి ఘటనలో చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది. రఘునాథపాలెం మండల కేంద్రానికి చెందిన ఈలప్రోలు రమణ కుమార్తెకు అల్లుడు రంజాన్ వాలీ మొదటి తలాక్ నోటీసు పంపించాడు. ఆయన ఖమ్మంలో ఉంటున్నాడు. గురువారం అల్లుడు రంజాన్ వలి కుటుంబ సభ్యులు రఘునాథపాలెంలోని రంజాన్‌వలి సొంత ఇంటికి వచ్చారు. మీవాళ్లను పిలిపించు మాట్లాడదామని భార్యతో చెప్పాడు. దీంతో రమణ కుటుంబ సభ్యులు శనివారం వెళ్లి మాట్లాడుతున్నారు. వారితో మాట్లాడుతుండగానే రంజాన్‌వలి, రమణ కుమారుడు ఉపేందర్ తలపై మంచంకోడుతో కొట్టాడు. హిమామ్‌వలి గౌరయ్య చెయ్యిపై కొట్టడంతో చెయ్యి విరిగింది. మిగతా కుటుంబ సభ్యులు వారిపై దాడి చేశారు. రమణ కుమారుడు ఉపేందర్‌ను ఖమ్మం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ గోపీ తెలిపారు.

బ్లాక్‌మార్కెట్‌కు సబ్సిడీ సిలెండర్లు

- జనావాసాల మధ్య గ్యాస్ రీఫిల్లింగ్
- ఒక్కోసిలెండర్ రూ.1000 వరకు అమ్మకం
- టాస్క్‌ఫోర్స్ దాడిలో 73 స్వాధీనం



నిందితులతో స్వాధీనం చేసుకున్న సిలెండర్లు

ఖమ్మంక్రైం: సబ్సిడీ గ్యాస్‌బండలతో అక్రమార్కులు దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. కొందరు చిన్నబండల్లో నింపుతూ, మరికొందరు ఇవే బండలను అదనపు ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకోసం జనావాసాల నడుమే ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ మాఫియాలో కొందరు వ్యాపారులతోపాటు గోదాముల నుంచి గ్యాస్‌ను ఇళ్లకు చేరవేసే కొందరు సిబ్బంది భాగస్వాములుగా ఉన్నారు. శనివారం టాస్క్‌ఫోర్స్ దాడిలో ఖమ్మంలో ఏకంగా తొమ్మిదిచోట్ల 73సిలెండర్లు దొరికాయి. కమాన్ బజార్, కస్పాబజార్, గాంధీ చౌక్ ఇలాంటి అత్యంత జనసమ్మర్దం గల ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర పనులకు తెగబడుతుండటం గమనార్హం. గ్యాస్ రీఫిల్లింగ్ చేసే క్రమంలో ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే జరిగే నష్టం ఊహించటం కష్టం.ఎటువంటి జంకు లేకుండా రీఫిల్లింగ్‌కు పాల్పడుతున్నారు. పెద్ద గ్యాస్ సిలిండర్‌ను చిన్న సిలిండర్‌పై బోర్లించి ప్రత్యేక పైప్ ద్వారా పై బండలోని గ్యాస్‌ను అడుగున ఉండే చిన్న సిలిండర్‌కు ఎక్కిస్తారు. ఈక్రమంలో పెద్ద సిలిండర్ నుంచి గ్యాస్ లీకై గాల్లో కలుస్తుంటుంది.. ఈ సమయంలో అక్కడ అగ్గిపుల్లలు వెలిగించినా, స్విచ్చులు వేసినా పెద్ద ప్రమాదం వాటిల్లుతుంది. ఈ క్రమంలో భవనాలు కూలేవీలుంది. సమీపంలోని మనుషుల ప్రాణాలకు ముప్పు కలుగుతుంది. కేజీ గ్యాస్‌ను రూ.110 నుంచి డిమాండ్‌ను బట్టి రూ.150వరకు విక్రయిస్తున్నారు. సాధారణ సిలిండర్‌లో 14 కిలోల గ్యాస్ ఉంటుంటుంది. దానినుంచి కిలోల చొప్పున ఎక్కిస్తుంటారు. గ్యాస్ సదుపాయం లేని వారు, విద్యార్థులు, ఇలాంటి చిన్నచిన్న సిలిండర్లను వినియోగిస్తున్నారు. వారికోసం నగర వ్యాప్తంగా రీఫిల్లింగ్ సెంటర్లు గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. పేదలకు పంపిణీ కావాల్సిన సబ్సిడీ సిలిండర్లను అక్రమార్కులు రీఫిల్లింగ్ కేంద్రాలకు దారి మళ్లిస్తున్నారు. ఇళ్లకు చేరవేసే గ్యాస్ సిలిండర్ల నుంచి కొంత గ్యాస్‌ను గుట్టు చప్పుడు కాకుండా తీసి వేరే సిలెండర్లలో నింపుతున్నారు వాటిని రీఫిల్లింగ్‌దారులకు విక్రయిస్తున్నారు. సంబందిత గ్యాస్‌డీలర్ల నుంచి వినియోగదారులకు గ్యాస్‌ను చేరవేసే వారిలో కొందరు ఈపనులకు పాల్పడు తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పేదలకు చేరాల్సిన సబ్సిడీగ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ చిల్లరగా విక్రయిస్తున్నారు. ఇందుకు పోలీస్‌ల శాఖ కానీ ఇటు సివిల్ సప్లైశాఖల సహకారంతో ఏళ్ల తరబడి ఈ అక్రమం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఇలా తతంగం ఖమ్మంలో ఏళ్ల తరబడి ఖమ్మం నగరంలో దాదాపు పదిహేను ఇరవై చోట్ల ఈ దందా జరుగుతున్నా సంబందిత శాఖలు చోద్యం చూస్తున్నాయి.

73 సిలెండర్లు స్వాధీనం

నగరంలో గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేసి 73 వంటగ్యాస్ సిలుండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐలు సదాని రంజన్, ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు కమాన్ బజార్, గాంధీచౌక్, ఖానాపురం హవేలి తదితర తొమ్మిది చోట్ల తనిఖీలు జరిపారు. రీఫిల్లింగ్ నిర్వహిస్తున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. 30పెద్ద, 43చిన్నసిలెండర్లను స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజులుగా జిల్లా వ్యాప్తం గా అక్రమ దందా లపై ఉక్కు పాదం మోపుతున్న టాస్క్‌ఫోర్స్ గ్యాస్ రీఫిల్లింగ్ మాఫియాపై దృష్టి సారించటంతో పెద్ద ఎత్తున దందా బయట పడింది.

పీడీ యాక్టు నమోదు చేస్తాం

- ఏసీపీ ఇస్మాయిల్

అక్రమ వ్యాపారాలు, ఆహార కల్తీలకు పాల్పడితే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జ్ ఏసీపీ ఇస్మాయిల్ హెచ్చరించారు. శనివారం సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పదేపదే మందలించినా కొందరు అక్రమ దందాను వీడటం లేదన్నారు. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లావ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు జరిపి ఇటీవల అనేక అక్రమ దందాలను వెలికితీశామన్నారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్టవేస్తామన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్‌ఎన్‌ఎన్	10	06

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855

ఈవో రమణమూర్తి: 94910 00705

ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	18
వందగదుల సదనం	62	43
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	14
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.00కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద భోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,000	4,600	5,000
మిర్చి	-	-	-
మిర్చి (తాలు)	-	-	-
కందులు	3,800	4,100	4,350
పెసలు	3,000	4,000	4,300
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	32	25
కొత్తగూడెం	32	25

రామాలయంలో సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం: చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో శనివారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణ ధారణ, సుదర్శన కలశ స్థాపన, ఆవాహన నిర్వహించారు. అలాగే సుదర్శన హోమం అనంతరం ప్రత్యేక ప్రసాదాన్ని సుద ర్శన స్వామికి నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు. చివరగా ఆశీర్వచనం తో సుదర్శన హోమ ప్రక్రియ పరిసమాప్తమైంది.

వైభవంగా కోదండ రాముని కల్యాణం

స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యో క్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలం బ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహిం చారు.

రామాలయాన్ని దర్శించుకున్న సింగరేణి కొత్తగూడెం జీఎం

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని సింగరేని కొత్తగూడెం జీఎం రమణమూర్తి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీతాయారు ఆలయాల్లో పూజలు చేశారు. అలాగే టీఎన్‌జీవో వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహిం చారు. భద్రాచలం డివిజన్ టీఎన్జీవో అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిత్యన్నదాన పథకానికి సూర్యపేటకు చెందిన టి.రాఘవకృష్ణ, సీత దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. ముందుగా వారు స్వామి వారిని దర్శించుకొని అనంతరం విరాళం అందజేశారు.



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



రామాలయంలో సింగరేణి కొత్తగూడెం జీఎం దంపతులు

బీమాపై పాడి రైతుకు అవగాహన కల్పించండి

డాల్డా ఈవో డాక్టర్ వెంకటనారాయణ

రావిగూడెం(నేలకొండపల్లి): పాడి పశువుల బీమాపై రైతుకు పూర్తి అవగాహన కలిగించటానికి గోపాలమిత్రలు కృషి చేయాలని పశు గణాభివృద్ధిసంస్థ జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ వెంకటనారాయణ కోరారు. పాడి పశువుల బీమా పథకాన్ని శనివారం రావిగూడెంలో డాక్టర్ వెంకటనారాయణ ప్రారంభించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ నల్లమల పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ వెంకటనారాయణ మాట్లాడారు. బీమా పథకంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా రైతు 20శాతమే భరిస్తాడన్నారు. డాల్డా అధ్యక్షుడు కొర్లకుంట నాగేశ్వరరావు మాట్లాడుతూ పాడి పశువుకు బీమా చేయించుకున్న రైతు ధీమాగా ఉంటాడన్నారు. విజయా డెయిరీకి పాలు పోసే రైతులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ టి.సంజయ్‌రెడ్డి,సీబీఓ డాక్టర్ రావెళ్ళ వెంకటరామారావు,ఎంపీటీసీ సభ్యుడు సూరేపల్లి రామారావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ నల్లమల పుల్లయ్య, గోపాలమిత్రలు కోటయ్య, నాగేశ్వరరావు, తాజ్, ఆంజనేయులు నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటనారాయణ

టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్

రంగులు వేయండి



జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	a	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	l	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	e	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, break, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: పాలన
జంతర్‌మంతర్: 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్: 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

ఆడబిడ్డకు బతుకమ్మ కానుక

జిల్లాలో 4,48,797 మంది మహిళలకు పండుగ చీరల పంపిణీ

పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీకి సన్నాహాలు

ఖమ్మం, వైరాలో గోదాముల ద్వారా సరఫరా

ఖమ్మం కలెక్టరేట్: బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు పండుగ చీరలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే ముస్లింలకు రంజాన్ సందర్భంగా, క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ల కు దుస్తుల పంపిణీ చేసిన ప్రభుత్వం తాజా గా హిందువులకు తెలంగాణాలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే బతుకమ్మ పండుగకు చీరెలు పంపిణీ చేసేందుకు ప్రభు త్వం శ్రీకారం చుడుతోంది. దీని కోసం జిల్లాలో పౌరసరఫరాలశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గత మూ డేళ్లుగా బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈమహిళలకు చీరెలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. జిల్లాలో 18ఏళ్ల నిండిన ప్రతీఆడబిడ్డకు చీరెలను అందించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

నిబంధనలు ఖరారు

రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగకు చీరెల పంపిణీకి ప్రభుత్వం నిబంధనలను ఖరారు చేసింది. జిల్లాలో గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీవో పీడీ) ఈకార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. గ్రామీణప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు, రేషన్‌షాపు డీలర్ ద్వా రా లబ్ధిదారుల గుర్తింపును చేపడతారు.

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నాం:

డీఎస్వో సంధ్యారాణి



బతుకమ్మ పండుగకు జిల్లాలో మహిళలకు చీరెలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నాం. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక చేశాం. చీరెలను నిల్వచేసేందుకు గోదాములను గుర్తించాం. అక్కడి నుంచి మండలాలకు ఆయా తహసీల్దార్లకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.



పంపిణీకి సిద్ధమవుతున్న చేనేత చీరలు

పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ బిల్‌కలెక్టర్లు, రేషణ్‌దుకాణ డీలర్ ద్వారా గుర్తిస్తారు. ప్రతీ తెల్లరేషన్‌కార్డులో ఉన్న మహిళలకు చీరెను అందించనున్నారు. 18ఏళ్ల నిండిన ప్రతిమహిళకు చీరెను అందిస్తారు. అర్హత కలిగిన మహిళలు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకెళి తే చీరను అందిస్తారు.

సన్నాహాలు పూర్తి

జిల్లాలో ఉచితంగా చీరెల పంపిణీకి జిల్లా పౌరసరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తోంది. ఇప్పటికే మండలాల వారీగా లబ్ధిదారుల జాబితాను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదికలను పంపించారు. ఈనేపథ్యంలో చీరల పంపిణీకి గోదాంలకు కూడా గుర్తించారు. ఖమ్మంలోని స్టేట్ వేర్‌హౌజింగ్ గోదాం, వైరాలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం(పీఏసీఎస్)లను గుర్తించారు. ఖమ్మం గోదాం ద్వారా 14మండలాలకు, వైరా పీఏసీఎస్‌ద్వారా ఏడు మండలాలకు చీరెలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. త్వరలో జిల్లాకు చీరెలను రానున్నట్లు తెలిసింది.

జిల్లాలో 4లక్షల 48,797 మందికి లబ్ధి

బతుకమ్మ పండుగకు ఉచితంగా ప్రభుత్వం అందిచే చీరెకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఇప్పటికే జిల్లా పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసింది. జిల్లాలో 3,95,840 తెల్ల రేషన్‌కార్డులు ఉండగా వీటిలో 18ఏళ్ల నుంచి ఆపైన వయస్సు కలిగిన మహిళలు 4లక్షల 48,797మంది ఉన్నట్లు లెక్కలు తేల్చారు. బోనకల్‌లో 14,697, చింతకాని 17,513, ఏన్కూరు 11,319, కల్లూరులో 21,851, కామేపల్లిలో 14,923, ఖమ్మం అర్బన్ 72,493, ఖమ్మం రూరల్ 25,491 మందికి లబ్ధిచేకూరనుంది. కొణిజర్ల మండలంలో 21,058 మందికి, కూసుమంచి 21,156, మధిర 21,734, ముదిగొండ 20,517, నేలకొండపల్లి 19,713, పెనుబల్లి 17,251, రఘునాధపాలెం 17,104, సత్తుపల్లి 22,837, సింగరేణి 18,218, తల్లాడ 18,413, తిరుమలాయపాలెం 22,534, వేం సూరు 15,333, వైరా 17,150, ఎర్రుపాలెం 16,492 మంది లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించారు.

జీఎస్టీ తగ్గించేవరకు

ప్రాణాలొడ్డి పోరాడుతాం

ఖమ్మంలో గ్రానైట్ అసోసియేషన్ నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభం

దీక్షలను ప్రారంభించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



దీక్షలకు మద్దతు తెలియజేస్తున్న తమ్మినేని

ఖమ్మంటౌన్: కేంద్ర ప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమలపై విధించిన 28 శాతం జీఎస్టీని 5శాతం తగ్గించేవరకు ప్రాణాలొడ్డి పోరాడతామని ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ నేతలు స్పష్టం చేశారు. జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాచౌక్‌లో నిరవధిక నిరాహార దీక్షలను గ్రానైట్ అసోసియేషన్ నేతలు చేపట్టారు. ఈ దీక్షలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించారు. గతరెండు రోజులుగా గ్రానైట్ అసోసి యేషన్ నేతలు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో శనివారం సాయంత్రం నుంచి ఆమరణ నిరాహార దీక్షలను చేపట్టారు.

గ్రానైట్ పోరుకు పూర్తి మద్దతు: తమ్మినేని

జీఎస్టీ తగ్గించాలని గ్రానైట్ అసోసియేషన్ చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, నాయకులు నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్‌లతో కలిసి గ్రానైట్ అసోసియే షన్ ఆమరణ దీక్ష శిబిరాన్ని సందర్శించి అనంతరం నిరవధిక దీక్షలను ప్రారంభించారు. చిన్న తరహా పరిశ్రమలపై జీఎస్టీ విధించడం వల్ల రాష్ట్రంలో స్థానిక పరిశ్రమలు మూత పడతాయన్నారు. జిల్లాలో గ్రానైట్ పరిశ్రమకు కావాల్సిన వనరులు ఉన్నా కేంద్రప్రభుత్వ వైఖరి వల్ల సదరు పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడుతారన్నారు.

లక్షలాది కార్మికుల కోసమే నిరాహార దీక్షలు:

అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి మధుసూదన్‌రావు

గ్రానైట్ పరిశ్రమలపై 2శాతం ఉన్న పన్నును జీఎస్టీ ద్వారా ఏకంగా 28 శాతం పెంచారని గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. జీఎస్టీ పెంపు వల్ల గ్రానైట్ పరిశ్రమలపై పెనుభారం పడి మూసివేసే పరిస్థితి వస్తుందని, లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడకుండా ఉండేందుకు నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. దీక్షా శిబిరంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రానైట్ వంటి చిన్నతరహా పరిశ్రమలపై జీఎస్టీని ఐదు శాతం మాత్రమే విధించాలని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీని కలిశామన్నారు. అలాగే సీఎం కేసీఆర్ కూడా లేఖరాసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకే నిరవధిక నిరాహార దీక్షలు చేపడుతున్నట్టు మధుసూదన్‌రావు తెలిపారు.

దీక్షలు చేపట్టింది వీరే..

జీఎస్టీని తగ్గించాలని తొమ్మిది మంది గ్రానైట్ అసోసియేషన్ నేతలు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గ్రానైట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వేముల రవికుమార్, నాయకులు పారా నాగేశ్వరరావు, తమ్మినేని వెంకట్రావ్, పాటిబండ్ల యుగంధర్, జొన్నలగడ్డ రవికుమార్, బాలాజీ ప్రసాద్, కనకమేడల సత్యనారాయణ, నజీర్, అశోక్ కతారి దీక్షలు చేపట్టారు. గ్రానైట్ అసోసియేషన్ దీక్షాశిబిరంలో కోశాధికారి వజినేపల్లి శ్రీనివాసరావు, పుసులూరి నరేందర్, బుగ్గవీటి శ్రీధర్, ఖాసీం, పుచ్చకాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు మేకళ్లచెరువు వెంకటేశ్వర్లు గ్రానైట్ దీక్షలకు మద్దతు ఇచ్చారు.

చీరల పంపిణీకి ముందస్తు ఏర్పాట్లుచేయాలి

● **వీడియోకాన్ఫరెన్స్‌లో చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్**

ఖమ్మం కలెక్టరేట్: అర్హులైన ప్రతీమహిళకు బతుకమ్మ చీరను పంపిణీ చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. సెప్టెంబర్‌లో జరగనున్న బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం కోటి 5 లక్షల చీరలను మహిళలకు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని, ఈ ప్రక్రియలో జిల్లా కలెక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గోదాములను ఎంపిక చేసి గ్రామస్థాయిలో పంపిణీ కేంద్రాలను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండి ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీర అందేలా చూడాలన్నారు. పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, జిల్లా అధికారులు, ఉద్యోగులకు మాత్రమే పంపిణీ బాధ్యత అప్పగించాలన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అన్ని గ్రామాలకు చీరలను పంపించి సెప్టెంబర్ 18, 19 పంపిణీ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఆ రెండు రోజుల్లో మిగిలిన అర్హులకు 20న పంపిణీ చేయాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో వార్డులవారీగా, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల గదులు, కమ్యూనిటీ హాలు, రేషన్ దుకాణాలకు సమీపంలో ఉన్న వాటిని ఎంపికచేసి పంపిణీ చేయాలన్నారు. మహిళా పోలీసులను పంపిణీ కేంద్రాల వద్ద విధులకు నియమించాలని సూచించారు. ప్రజాప్రతినిధులను చీరల పంపిణీకి విధిగా ఆహ్వానించాలని చీఫ్ సెక్రటరీ కలెక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖమ్మం, వైరాలో గోదాంలను ఎంపికచేసి వాటిని బాధ్యులకు అప్పగించినట్టు చెప్పారు. జిల్లాలో 18సంవత్సరాలు నిండిన మహిళలు 4,48,797 మంది ఉన్నట్టు తెలిపారు. 21మండలాల్లో వైరా గోదాముకు7, ఖమ్మం గోదాముకు 14గోదాములు కేటాయించినట్టు కలెక్టర్ వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, శిక్షణ కలెక్టర్ జి. హన్మంతు కొడింభ, డీఆర్‌డీఏ పీడీ మురళీధర్‌రావు, నగరపాలక కమిషనర్ శ్రీనివాస్, డీఎస్‌వో సంధ్యారాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ లోకేష్‌కుమార్

4 వరకు ‘ఎంఆర్’ లక్ష్యం పూర్తవ్వాలి

● **ఇప్పటి వరకు 81శాతం పూర్తి: డీఎంహెచ్‌వో**

ఖమ్మం టౌన్: ఎంఆర్ వ్యాక్సిన్ల లక్ష్యం వచ్చేనెల 4వ తేదీ వరకు పూర్తిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల రావు ఆదేశించారు. మీజిల్స్ రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌పై శనివారం తన కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ 17వ తేదీ నుంచి తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నా మన్నారు. ఇప్పటివరకు 2.15లక్షల మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా 1.74లక్షల మందికి (81 శాతం) ఎంఆర్ వ్యాక్సిన్లు వేశామన్నారు. వచ్చే నెల 4వ తేదీ వరకు పూర్తి లక్ష్యం సాధించాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.మాలతి మాటాడారు. పాఠశాలల్లో, అంగన్‌వాడీల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేసేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, డీఎంవో డాక్టర్ కళావతిబాబు, ఏవో డాక్టర్ రాజేష్, డీటీసీవో డాక్టర్‌రాంబాబు, పీవోడాక్టర్ ప్రమీల, వైద్యాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కొండల్‌రావు

వ్యాధుల నివారణకు తట్టు-రూబెల్లా వ్యాక్సిన్: డాక్టర్ సుబ్బారావు

చింతకాని: పిల్లల్లో వచ్చే పలు రకాల వ్యాధులు దరి చేరకుండా ఉండేందుకే తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్నామని స్థానిక వైద్యుడు డాక్టర్ సుబ్బారావు తెలిపారు. మండలపరిధిలోని పాతర్లపాడు, రేపల్లెవాడ గ్రామాలలో పిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్న కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పాతర్లపాడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధులు దరిచేరకుండా వ్యాక్సిన్ వేస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది మధుసూదన్‌రావు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

గణపతికి ప్రత్యేక పూజలు

●వాడవాడలా విఘ్నేశ్వరుడి విగ్రహాల ప్రతిష్ఠ ● ప్రసాదాల పంపిణీ

మధిర: వినాయక చవితి ఉత్సవాలను మధిర పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చవితి సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులతోపాటు అన్నివార్డుల్లోనూ ప్రజలు విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు చేశారు. వర్తకసంఘం ఆధ్వర్యంలో, రైల్వేగేట్ సెంటర్ వద్ద, క్లబ్‌కాంప్లెక్స్‌లో, వస్త్రవ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో, గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, బంజారాకాలనీ, సుందరయ్యనగర్, అండర్‌బ్రిడ్జి రోడ్డులో, పుల్లఖండం వారి వీధి, లడకబజారులో, ఆజాద్‌రోడ్డు, చెరుకుమల్లివారి వీధి, ప్రకాశంరోడ్డు తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటుచేశారు. రైల్వేగేట్ సెంటర్లో 24అడుగుల ఎత్తు ఉన్న విగ్రహాన్ని నెలకొల్పారు. వినాయకుడికి న్యాయవాది సి.గోపాల్ 108కిలోల లడ్డూను సమర్పించారు. బంజారాకాలనీలో ముస్లిం యువకులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేయటం విశేషం. భక్తులు అధిక సంఖ్యలో విఘ్నేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అలాగే మండపాల వద్ద భక్తులు పోటాపోటీగా వినాయకుడికి లడ్డూలను సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ తిరుపతి రెడ్డి, చైర్‌పర్సన్ నాగరాణి, స్థానిక పురప్రముఖులు మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అర్చకస్వాములు కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చింతకానిలో: మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని అన్ని గ్రామాలలో యువత వినాయక చవితి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయాగ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మధిర రూరల్‌లో: మధిర మండలంలోని అన్ని గ్రామాల్లో చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయాగ్రామాల్లో పలు సంఘాలు, యువత ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున పూజలు చేశారు. మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. దెందుకూరు గ్రామంలో బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు.

ఇల్లూరులో ముస్లిం యూత్ ఆధ్వర్యంలో..

మధిర మండలం ఇల్లూరు గ్రామంలో ముస్లిం కాలనీలో స్థానిక ముస్లిం యువకులు వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి సోదరభావాన్ని చాటుకున్నారు.

ఎర్రుపాలెంలో: మండలంలోని అన్ని గ్రామాలలో శక్రవారం అత్యంత ఉత్సాహంతో గణపయ్యకు పూజలు చేశారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మధిర టౌన్: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మధిరలో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీచేశారు. మధిర మెయిన్‌రోడ్డులోని విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద సంజీవని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయకుళ్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనా జగదీష్, వీరభద్రం, నర్సింహారావు పాల్గొన్నారు. అలాగే వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మధిర టుటౌన్‌లోని చంద్రిక మెడికల్స్ వద్ద మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు.

బోనకల్‌లో: మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం గణేష్ మండపాల వద్ద ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పలుచోట్ల పందిళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.



వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతికి పూజలు చేస్తున్న భక్తులు



పుల్లఖండం వారి వీధిలో, మధిర రైల్వేగేట్ సెంటర్లో, ఇల్లూరు గ్రామంలో పూజలు



వంగవీడులో గణేష్ విగ్రహానికి పూజలు, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ, బోనకల్‌లోని గణేష్ విగ్రహం వద్ద పూజలు, మధిర బంజారాకాలనీలో ముస్లిం యువకుల ఆధ్వర్యంలో..

పాఠశాలలో మినరల్‌వాటర్‌ప్లాంట్ ప్రారంభం

మధిర రూరల్: మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి కృషితో మంజూరైన మినరల్‌వాటర్ ప్లాంట్‌ను శనివారం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జవ్వాజి ఆనందరావు ప్రారంభించారు. ఐఐసీటీ హైదరాబాద్‌వారి సహకారంతో రేణుకాచౌదరి ఈ ప్లాంట్‌ను ఏర్పాటుచేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందలపు మోహన్‌రావు, నాయకులు కర్లపూడి అప్పారావు, కొఠారి రాఘవ, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అయిలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి, కారుమంచి రాజశేఖర్, మాదల వీరయ్య, ఆవుల గురుబ్రహ్మం, ఆవుల కిరణ్, మందలపు నర్సింహారావు, రవి, హెచ్ఎం కృష్ణారావు, విద్యాకమిటీ చైర్మన్ సోమా కృష్ణయ్య పాల్గొన్నారు.



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

స్త్రీ, పురుషులిద్దరూ సమానమే: ప్రిన్సిపాల్

మధిర: మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, స్త్రీ, పురుషులు సమానమే అన్న భావనను అందరూ పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.లలితబాబు అన్నారు. శనివారం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్స్ ఈక్వాలిటీడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారిత విభాగాధిపతి జి.అరుణ మాట్లాడుతూ స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయం, వివక్ష పోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు, అధ్యాపకులు మధు, పూర్ణచందర్‌రావు, జి.మధు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహిళా సాధికారిత విభాగాధిపతి అరుణ

ఘనంగా మదర్‌జయంతి వేడుకలు



మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శీలం వెంకటరెడ్డి, బోనకల్‌లో..

మధిర: మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను భరత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలోని మదర్‌థెరిస్సా విగ్రహానికి యాజమాన్యం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, కరస్పాండెంట్ విద్యాలత, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధిర టౌన్: స్వేరోస్ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం మదర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిరలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, మానసిక సేవాసదనంలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ కోట రాంబాబు, సభ్యులు మారుపాక బాబూరావు, నాగరాజు, ప్రభాకర్, పృథ్వి, బాబూరావు పాల్గొన్నారు.

బోనకల్‌లో: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా 107జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలోని మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. .అనంతరం థెరిస్సా విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిబాబు, సిస్టర్ ఆల్ఫీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో: ఎర్రుపాలెం సెంట్ విన్సెంట్ పాఠశాలలో ఫాదర్ సజీ, జీ.ప, ఉన్నతపాఠశాలలో యంఈవో మురళీ మెహన్ మామునూరులోని అమ్మనాన్న వృద్ధాశ్రమంలో సర్పంచ్ రమణారెడ్డి మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు.

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	ఫిదా
● వాసవి	అర్జున్‌రెడ్డి

విద్యార్థినిని వేధిస్తున్న యువకుడి అరెస్టు

వైరా: విద్యార్థినిని వేధిస్తున్న ఒక యువకుడిపై వైరా పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మండలంలోని కొండకొడిమ గ్రామానికి చెందిన ఒక విద్యార్థిని వైరాలో ఇంటర్ చదువుతోంది. అదే గ్రామానికి చెందిన నూకల నాగరాజు(23)తనను ప్రేమించాలని నిత్యం వేధిస్తున్నాడు. దీంతో ఆవిద్యార్థిని పోలీసులను ఆశ్రయించింది. షీటీం పోలీసులు రంగప్రవేశం చేసి వైరా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో విచారణ జరిపి విద్యార్థినిని వేధిస్తున్న యువకుడిని కనిపెట్టారు. నాగరాజు విద్యార్థినిని వేధిస్తున్నట్లు నిర్ధారించుకుని కేసు నమోదుచేశారు.

ఘనంగా చవితి వేడుకలు

వాడవాడలా గణేష్ విగ్రహాల ఏర్పాటు ● ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు



వైరా కోదండ రామాలయంలో వినాయక విగ్రహాలకు పూజలు

వైరా: వినాయక చవితిని వైరాలో శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామాల్లో వాడవాడలా ఏర్పాటుచేసిన మండపాల్లో గణపతి విగ్రహాలకు భక్తులు పూజలు చేశారు. భారీగా వినాయక పూజా సామగ్రిని విక్రయించారు. మండపాలకు విద్యుత్‌లైట్లు అలంకరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా పాత బస్టాండ్ సెంటర్లో మట్టి వినాయక విగ్రహాలను లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, జిల్లా సెక్రటరీ శ్యాంబాబు పంపిణీ చేశారు. ఉపేంద్ర, బుచ్చిరామారావు, నూకల వాసు, మాదినేని సునీత, రాజారావు, పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, నర్సింహారావు, లగడపాటి ప్రభాకర్ పాల్గొన్నారు. వాసవీ యూత్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, యూత్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణేష్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బాణోతు నర్సింహారావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు నాగేశ్వరరావు, వేముల రత్నాకర్, పూర్ణకంటి రామారావు, కన్నెగంటి హుస్సేన్, పమ్మి తిరుమలరావు, బండారు తిరుపతిరావు, సూర్యదేవర శ్రీధర్, అన్వర్‌పాషా పాల్గొన్నారు.

ఏన్కూరు: మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వినాయక మండపాలను, దేవాలయాలను సర్వాంగాసుందరంగా తీర్చిదిద్దారు. రకరకాల రంగుల్లో ఆకర్షణీయమైన వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు, మహిళలు పూజా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఏన్కూరు, టీఎల్‌పేట, తిమ్మారావుపేట, నాచారం, రేపల్లెవాడ, రాయమాధారం, కేసుపల్లి, శ్రీరాంపురం తండా తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

కొణిజర్ల: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో 115కు పైగా గణనాథులు కొలువుతీరారు. భక్తిశ్రద్ధలతో భక్తులు తెల్లవారుజామున నుంచే విగ్రహాలను ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో 5 నుంచి 10కి పైగా విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాల వద్ద ఉదయం, సాయంత్రం పూజారుచే పూజలు చేపించి వినాయకుడికి నైవేద్యం పెట్టిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని కమిటీల నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌ల వద్ద అనుమతులును కూడ తీసుకున్నారు.

కారేపల్లి: మండలంలో గణేష్‌నవరాత్రుల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి, మండలవ్యాప్తంగా వేడుకలు నిర్వహించేందుకు భక్తులు మండపాలను ప్రత్యేకంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ప్రతిరోజూ పూజకార్యక్రమాలతోపాటు, భజనలు, డ్యాన్స్ పోగ్రాంలు వంటివి ఏర్పాటు చేశారు. కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కారేపల్లి రూరల్ సీఐ సాంబరాజు కోరారు. కాగా అధికారులు ఆంక్షాలు విధించడంతో గ్రామాల్లో విగ్రహాల ఏర్పాటుకు యువకులు ముందుకురాలేదు. గతేడాది మండల వ్యాపితంగా 85 విగ్రాహలను ఏర్పాటుచేయగా భక్తులు 45 విగ్రహలను ఏర్పాటు చేశారు.



కొణిజర్లలో పూజలు



కారేల్లిలో పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు, గ్రామస్థులు



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలపంపిణీ



పంపిణీ వాసవీయూత్ ఆధ్వర్యంలో ..

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి



మదర్‌థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వైరా: వైరాలో శనివారం మదర్‌థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైరా ఎంపీపీ బొంతు సమత, జడ్పీటీసీ సభ్యురాలు బొర్రా ఉమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు ముళ్లపాటి సీతరాములు, టెలికం అడ్వజరీ కమిటీ సభ్యుడు సూతకాని జైపాల్, మదర్‌థెరిస్సా సేవాసమితి అధ్యక్షుడు మోటపోతుల జోజి, ఉపాధ్యాయుడు నాగబత్తిని భాస్కర్ మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద విద్యార్థులకు 1200నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. పేద వితంతువులైన వందమందికి చీరెలను ఎంపీపీ, జడ్పీటీసీ అందజేశారు. సేవాసమితి అధ్యక్షుడు మోటపోతుల జోజిని సత్కరించారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.రామచంద్రయ్య, సీహెచ్.విజయకుమారి, యరమల కోటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏన్కూరు: ఏన్కూరులో శనివారం మదర్‌థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం కాలనీనాచారంలో వృద్ధులు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మదర్‌థెరిస్సా సేవాసమితి అధ్యక్షుడు తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా సక్రునాయక్, తహసీల్దార్ అరుణ, ఎంపీటీసీ వరలక్ష్మీ, భాస్కర్‌రావు, మైసారావు, సత్యనారాయణ, సీతరామయ్య, ఈశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఏన్కూరు: మండల పరిధిలోని జన్నారం సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన నాగూల్‌మీరా అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై ఏన్కూరు మండలం జన్నారం వైపు వెళ్తుండగా జన్నారం సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి కిందపడిపోయాడు. కాలు, చేయి విరిగాయి. తలకు గాయమైంది. 108వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎంఈవోకు వినతి

కొణిజర్ల: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా మండలంలోని ఎస్‌టీయు సంఘ నాయకులు శనివారం కొణిజర్లలో ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్1న సామూహిక సెలవు ప్రకటించాలని వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు షేక్ ముజాఫర్, సూర్యనారాయణ, కరామత్‌అలీ, లేడిబోయిన గోపాలరావు, సైదా, మురళి, రాణి, శివాజి, నరసింహరావు, వెంకటేశ్వర్లు, అల్తాఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

'సెప్టెంబర్ నుంచి సీపీఎం మహాసభలు'

కొణిజర్ల: సీపీఎం గ్రామ, మండల, జిల్లా మహాసభలు సెప్టెంబర్ నెల నుంచి ప్రారంభమై 2018 ఏప్రిల్ వరకు జరుగుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం కొణిజర్లలో జరిగిన మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీపీఎం మహాసభలు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం పటిటంచుకోకుండ నిర్లక్ష్యం చేస్తుందని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిరక్షణ కోసం ఈనెల 28న చలో సాగర్‌కు పిలుపునివ్వడం జరిగిందని రైతులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య వీరభద్రం, మండల కార్యదర్శి తాళ్ళపల్లి కృష్ణ, కొప్పుల కృష్ణయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, చెరుకుమళ్ళ కుటుంభరావు, చల్లా నారాయణ పాల్గొన్నారు.

ఎన్నెస్పీ అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

కొణిజర్ల: మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వడ్లమూడి ఉమారాణి అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఎన్నెస్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచులు చెరుకుమల్లి రవి, కొత్తా వెంకటేశ్వర్లు ఆట్లాడుతూ పనులపై అధికారుల పర్యవేక్షణ ఉండటంలేదని, అవినీతిమయంగా మారాయని ఆవేదన చెందారు. నా పరిదిలో సక్రమంగానే పనులు జరుగుతున్నాయని, అవినీతి ఉంటే నిరూపించవచ్చునని ఏఈ సమాదానం ఇచ్చారు. అవినీతి, నాసిరక పనులను చూపిస్తాం అంటూ సభ్యులు బదులిచ్చారు. ఏఈ కొత్తాగా వచ్చాడని ప్రజాప్రతినిధులను గౌరవిస్తామని వర్క్‌ఇన్‌స్పెక్టర్ సారీ చెప్పాడు. దాంతో సభ్యులు శాంతించారు. సమావేశానికి ఐబి, ఆర్‌అండ్‌బి, విద్యుత్, ఫారెస్ట్, ఇతరశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివరావు, ఎంపీడీవో శ్రీనువాసరావు, సూపరిండెంట్ రేవతి, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ నరసింహరావు పాల్గొన్నారు.



సమావేశంలో ఎన్నెస్పీ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

మిర్చినారు చోరీ

కారేపల్లి: మండల పరిధిలోనే బాజుమల్లాయిగూడెంపంచాయతీ పాటిమీదిగుంపులో నలుగురు రైతులకు చెందిన మిర్చినారు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళనట్లు రైతులు శనివారం తెలిపారు. ప్రస్తుతం వర్షం కురుస్తుండటంతో తోటలు వేయలేదని వర్షం తగ్గగానేతోటలు వేసుకుందామని బావించామని. అయితే శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మిర్చినారు మొత్తం పీకి ఎత్తుకపోయారని తెలిపారు. సర్పంచ్ గుగులోత్‌సుజాత ఆధ్వర్యంలో పోలీసులకు పిర్యాదుచేసిన్నట్లు రైతులు గుగులోత్ రమేష్, గుగులోత్ తక్రియ, గుగులోత్ మారు, గుగులోత్ జైత్రం తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

సినిమాలు

వైరా: వాసవీ- లై

ఏన్కూరు: లక్ష్మీనరసింహా - లై

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శతజయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీమీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: • నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. • మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. • పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. • ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. • మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. • వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. • శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. • వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: • ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. • కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. • గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు • నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. • వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. • రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు • భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. • ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. • భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. • అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

• పోర్టులాండ్ సిమెంట్ • ఫ్లైయాష్ • రంపపు పొట్టు • ఇసక • సిలికా పొడి • రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
   (1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
   (1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
   (1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
   (5) None of these
4. In which department is the lowest number of Females working?
   (1) Content (2) Production (3) HR
   (4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
   (1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
   (5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
   (1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
   (5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
   (1) 40 (2) 400 (3) 5040 (4) 2520
   (5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
   (1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
   (1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
    (1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
    (4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$

(5) $x = y$ or Relation between x and y cannot be established.

11\. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$

II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12\. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$

II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13\. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$

II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14\. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$

II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15\. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$

II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1\. (3) Required total

$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$

$= 28 + 80 + 140 + 160 + 380 + 200$

$= 988$

2\. (4) Required no. of female in HR department

$= 600 \times \frac{8}{12} = 400$

3\. (1) Required ratio

$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$

$= 160 : 380$

$= 8 : 19$

4\. (1) No. of females working in Content department

$= \frac{100}{25} \times 18 = 72$

Production department

$= \frac{400}{5} \times 3 = 240$

HR department $= \frac{600}{12} \times 8 = 400$

Account department $= \frac{300}{15} \times 8 = 160$

∴ Required answer is Content department

5\. (5) Required total

$= 100 + 200 + 300 + 400 + 500 + 600$

$= 2100$

6\. (4) Let he should pay ₹ x at the third year.

ATQ,

$x = 3000\left(1+\frac{10}{100}\right)^3 - 1000\left(1+\frac{10}{100}\right)^2 - 1000\left(1+\frac{10}{100}\right)^1$

$\Rightarrow x = 3993 - 1210 - 1100$

$\Rightarrow x = ₹ 1683$

7\. (3) 'LOGARITHMS' contains 10 different letters.

Required no. of words

= No. of arrangement of 10 letters, taking 4 at a time.

$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$

$= 5040$

8\. (3) Here, n(s) = 10 + 25 = 35 and n(E) = 10

So, P (E) $= \frac{n(E)}{n(S)}$

P (getting a prize) $= \frac{10}{10+25}$

$= \frac{10}{35} = \frac{2}{7}$

9\. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...

A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.

There are: 23875, 32875, 28375, 82375.

10\. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.

After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.

Total investment made by Bipin

= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000

Total investment made by Lucky

= 625000 × 7 = ₹ 43,75,000

Let the number of months for which Jawed made the investment be ₹ a

Ratio of profits

= 3900000 : 4375000 : 500000 a

= 156 : 175 : 20a

Let the total profits be ₹ b

Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.

$\frac{156}{156+175+20a} \times b - 37440$

and $\frac{175}{156+175+20a} \times b - 42000$

Solving these two equations we get,

$a = 6$

and $b = ₹ 1,08,240$

Profit made by Jawed

= 108240 − 37440 − 42000

= ₹ 28,800

(11-15) :

11\. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$

$\Rightarrow 35x = -70$

$\Rightarrow x = -2$

II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$

$\Rightarrow 3y = -7$

$\Rightarrow y = \frac{-7}{3}$

Clearly, $x > y$

12\. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$

$\Rightarrow \frac{18+6x-12}{x^2} = \frac{8}{x^2}$

$\Rightarrow 6x + 6 = 8$

$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$

II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

$\Rightarrow y^3 = 16.95 - 15.32$

$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$

Clearly, $x < y$

13\. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$

$\Rightarrow \frac{32+1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$

$\Rightarrow x^3 = 227.16$

II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$

Clearly, $x > y$

14\. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$

$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$

$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$

$\Rightarrow 2x(x-4) - 3(x-4) = 0$

$\Rightarrow (2x-3)(x-4) = 0$

$\Rightarrow x = \frac{3}{2}, 4$

II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$

$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$

$\Rightarrow 2y(2y-1) - 3(2y-1) = 0$

$\Rightarrow (2y-3)(2y-1) = 0$

$\Rightarrow y = \frac{3}{2}, 1$

Clearly, $x \geq y$

15\. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$

$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$

$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$

$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$

$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$

II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$

$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$

Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **151**

ఎస్ 5 గ్రేడ్ పోస్టులు

ఫోర్‌మన్

విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40

అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి

విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35

అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి

జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12

అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి

జూనియర్ సూపరింటెండెంట్

విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5

అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు

అసిస్టెంట్

విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15

అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్

అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24

అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20

అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి

వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు

ప్రొబెషన్: ఏడాది

ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.50

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు వ్యవధి: రెండేళ్లు

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1

వెబ్‌సైట్: www.manage.gov.in



ఖమ్మం బస్టాండ్ వెనుక...





'ఆంధ్రజ్యోతి' ఖమ్మం యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహానికి పూజలు చేస్తున్న బ్రాంచి మేనేజర్ పుల్లారావు దంపతులు, యాడ్స్ మేనేజర్ రమేష్‌బాబు దంపతులు, హాజరైన సిబ్బంది

గణేష్ మహరాజ్‌కీ జై

జిల్లాలో వైభవంగా ప్రారంభమైన గణపతి నవరాత్రోత్సవాలు

జిల్లాలో వినాయక నవరాత్రోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో గణపతి విగ్రహాలను కొలువుదీర్చారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. లంభోధరుడి మట్టి ప్రతిమలను తమ ఇళ్లలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించమని వేడుకున్నారు. గణనాథుడిని దర్శించుకునేందుకు తెలవారుజామునుంచే భక్తులకు ఆలయాలకు చేరుకున్నారు. ఖమ్మం, సత్తుపల్లి, మధిర, వైరా, కూసుమంచితో పాటు వాడవాడలా ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవ మండపాల్లో వివిధ రూపాల్లో గణనాథులను కొలువుదీర్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మహారాజ్‌కి జై అంటూ నినాదాలతో ఉత్సవ మండపాలను హోరెత్తించారు.

-ఖమ్మం సాంస్కృతికం



వైరాలో ఉయ్యాలలో కొలువైన వినాయకుడి విగ్రహం



బ్రాహ్మణ బజార్



ఖమ్మం పంపింగ్‌వెల్ రోడ్డులో...



ఖమ్మంలో ఓ పాఠశాలలో ఇస్తారు ఆకులతో తయారు చేసిన గణపతి ప్రతిమ



ఖమ్మం బొమ్మన సెంటర్‌లో...



ఖమ్మం మామిళ్లగూడెంలో శంఖు గణపతి



ఖమ్మం డీఆర్‌డీఏ రోడ్డులో...



వైరాలో కోదండ రామాలయంలో మట్టి గణపతికి పూజలు



తల్లాడలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ఖమ్మం బోనకల్ రోడ్డులో...



- నేడు రేపు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పార్లమెంటరీ కమిటీ పర్యటన
- రేణుకాచౌదరి సారథ్యంలో ఏంపీల బృందం రాక
- అడవులు, కాలుష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీపై క్షేత్రస్థాయిలో సమీక్ష

పర్యావరణ సమస్యకు పరిష్కారం లభించేనా..?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)

జిల్లాలో అడవుల పరిస్థితి, పెరుగుతున్న కాలుష్యం, సైన్స్‌అండ్ టెక్నాలజీ పరిస్థితిని పరిశీలించేందుకు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి చైర్‌పర్సన్‌గా ఉన్న కేంద్ర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆది, సోమవారాల్లో జిల్లాలో పర్యటించనుంది. క్షేత్రస్థాయి పరిశీలనతోపాటు ప్రజలనుంచి వినతిపత్రాలు, అధికారులతో సమీక్షలు నిర్వహించి వాస్తవ పరిస్థితిపై అధ్యయనం చేసి కేంద్రానికి ఈ బృందం నివేదిక సమర్పించనుంది. ఇప్పటివరకు జిల్లాలో శాసనసభ పక్ష కమిటీలు మాత్రమే పర్యటించిన సందర్భాలున్నాయి. కేంద్ర పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జిల్లాకు రావడం ఇటీవలి కాలంలో తొలిసారని చెప్పవచ్చు.

అడవులపై వేటు..

రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అడవులు అత్యధికంగా ఉన్న ప్రాంతంగా గుర్తింపు ఉంది. విభజన తరువాత భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా పూర్తిస్థాయి అడవులు, గిరిజనులు నివసిస్తున్న జిల్లాగా గుర్తింపు సాధించింది. అయితే గత రెండు దశాబ్దాలుగా జిల్లాలో అటవీ ప్రాంతం అన్యాక్రాంతమవుతోంది. ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల ప్రాంతంలో పోడు సాగుతో అడవులు అంతరిస్తున్నాయి. కలప స్మగ్లర్లు విలువైన టేకు, జిట్రేగు వంటి కలపను అక్రమంగా తరలించడం, ఇతర మారుజాతి కలపను కూడా అక్రమంగా తరలించడంతో అటవీ ప్రాంతం కనుమరుగవుతోంది. పోడు భూములకు పట్టాలిచ్చే ప్రక్రియ సాకుతో గడిచిన దశాబ్ధకాలంలో జిల్లాలో విచ్చలవిడిగా అడవులు నరికి పత్తి, కంది వంటి పంట వేస్తున్నారు. ఇలా అడవులు విధ్వంసమవుతుండడంతో పర్యావరణ సమతౌల్యం దెబ్బ తింటోంది. అటవీ జంతువులు కనుమరుగవుతున్నాయి. కిన్నెరసాని అభయారణ్యం పేరుకే పరిమితమైంది. ఇక రాజకీయ పార్టీలు పోడు పట్టాల పేరుతో భారీగా ఉద్యమాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గిరిజనులు సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని గిరిజన సంఘాలు, రాకీయపక్షాలు, స్టాండింగ్ కమిటీకి జిల్లాలో భారీగా దరఖాస్తులు ఇచ్చే అవకాశముంది.

కాలుష్య కోరల్లో పారిశ్రామిక ప్రాంతాలు..

ఖమ్మం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ, భద్రాద్రి కొత్తగూడెంలో సింగరేణి, ఐటీసీ బీపీఎల్, హెవీ వాటర్ ప్లాంట్, కేటీపీఎస్, నవభారత్ వంటి కర్మాగారాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో గ్రానైట్ తవ్వకాలు జరిపి ఆ తర్వాత క్వారీలను పూడ్చకుండా వదిలేస్తున్నారు. రోడ్ల వెంట వ్యర్థాలను వదిలేస్తుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయి. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లుందులో ఓపెన్‌కాస్ట్, భూగర్భగనుల వల్ల వాయుకాలుష్య పెరుగుతోంది. దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కేటీపీఎస్ నుంచి భారీగా వస్తున్న బూడిదతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. పేపర్‌బోర్డుకు వెళ్లే కలప, పేపర్ లారీలతో కాలుష్యం పెరుగుతోంది. ఐటీసీ పేపర్‌బోర్డు నుంచి విడుదలయ్యే దుర్వాసనతో ప్రజలు వ్యాధుల భారీన పడుతున్నారు.

కలుషితమవుతున్న జలాలు

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి, కిన్నెరసాని నదులు కాలుష్యం కోరట్లో చిక్కుకున్నాయి. గోదావరి నది పరివాహక పట్టణ ప్రాంతం నుంచి విడుదలయ్యే వ్యర్థాలతోపాటు ఐటీసీ నుంచి కూడా గోదావరిలోకి వ్యర్థాలు కలుస్తున్నాయి. కిన్నెరసాని నుంచి కేటీపీఎస్ బూడిద నీరు కూడా గోదావరిలో కలుస్తోంది. దాంతో ఈ నదులు నీరు కూడా కలుషితమై మత్స్య సంపద కనుమరుగవుతోంది. సారపాకలోని బీపీఎల్ నుంచి వచ్చే వృధానీరు రెడ్డిపాలెం వద్ద గోదావరిలో కలుస్తోంది. ఆ దిగువన ఉన్న గ్రామాల్లో ప్రజలు, పశువులు తాగడం వల్ల అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారు.

పార్లమెంటరీ కమిటీ పర్యటనతో రెండు జిల్లాల్లో ఉన్న పలు అంశాలు, సమస్యలు పరిష్కారమవుతాయని గిరిజన సంఘాలు ఆశిస్తున్నాయి. జిల్లాకు వస్తున్న స్టాండింగ్ కమిటీ మొదట ఖమ్మం అర్బన్ మండలంలో రూ. 5కోట్ల వ్యయంతో చేపడుతున్న అటవీ పార్కును సందర్శించనుంది. అక్కడ చేపడుతున్న నిర్మాణాలు, పెంచుతున్న చెట్లను కూడా కమిటీ పరిశీలిస్తుంది.

స్టాండింగ్ కమిటీ పర్యటన ఇలా...

27న ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరతారు.

10 గంటలకు ఖమ్మం చేరుకుంటారు.

11.30 గంటలకు అర్బన్ మండలంలోన్ని వెలుగుమట్ల, ఫారెస్ట్ పార్కును పరిశీలన

12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు సుజాతనగర్‌లో రైతులతో సమావేశం అక్కడ వ్యవసాయ పంటల పరిశీలన అనంతరం కొత్తగూడెం వెళ్తారు.

2.45 గంటలకు సింగరేణి భూగర్భ గనులను పరిశీలిస్తారు.

4.45 గంటలకు కేటీపీఎస్ పాల్వంచ కర్మాగారాన్ని సందర్శించి అధికారులతో సమావేశమవుతారు. రాత్రికి భద్రాచలం పేపర్‌బోర్డు విశ్రాంతి గృహానికి చేరుకుంటారు.

28వ తేదీ ఉదయం 7 గంటలకు భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం సందర్శన

10 గంటలకు మణుగూరులో భార జల కర్మాగారం సందర్శన, మధ్యాహ్నం 1.40 గంటకు ఐటీసీ బీపీఎల్ సందర్శన, అధికారులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్‌కు పయనమవుతారు.

దక్షిణ గంగ ప్రక్షాళన ఎప్పుడు?

- నిరంతరం గోదావరిలో కలుస్తున్న వ్యర్థాలు
- రోగాలకు కారణమవుతున్న కలుషిత తాగునీరు
- జలచరాల సంపద పెంపునకు చర్యలేవి
- నేడు, రేపు జిల్లాలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

భద్రాచలం: దేశంలో అత్యంత పవిత్రమైన గంగా నదిని కాలుష్య కోరల నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తోంది. కాని దక్షిణ గంగగా ప్రసిద్ది గాంచిన గోదావరి నదిని ప్రక్షాళన చేయకపోవడంపై సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు పరిశ్రమల నుంచి మరో వైపు పట్టణాలు, గ్రామాల నుంచి వస్తున్న వ్యర్థాలతో గోదావరి కాలుష్య కోరల్లో చిక్కుకొని తన సహజత్వాన్ని కోల్పోతోంది. ఎంతో అమూల్యమైన జలచరాలు అంతరించిపోతున్నా పట్టించుకొనే దిక్కే లేదు. కలుషిత నీరు తాగడంతో మనుషులు కూడా అనారోగ్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రాన్ని దర్శించేందుకు వచ్చే భక్తులు గోదావరి కాలుష్య కోరల్లో చికు్క కొని ఉండ టాన్ని చూసి జీర్ణించుకోలేకపోతున్నారు. భద్రాద్రి పట్టణంలో వాడిన వ్యర్థ నీరు గోదావరిలో కలుస్తున్న ప్రాంతానికి కేవలం 50 మీటర్ల దూరంలో ప్రతి రోజు భద్రాద్రి రామయ్య తీర్థ బిందె తీసుకొస్తుండటం గమనార్హం.



భద్రాచలం వద్ద పట్టణంలోని మురుగునీరు గోదావరిలో కలిసే ప్రాంతం



కిన్నెరసానిలో కలుస్తున్న వ్యర్థజలాలు

మురుగునీరు కలిసే చోటే గోదావరి స్నానాలు

గోదావరిలో భద్రాచలం పట్టణం నుంచి వచ్చే మురుగునీరు కలుస్తుండగా ఆ ప్రవాహం వంద మీటర్లు ప్రవహించిన తరువాత గోదావరి స్నాన ఘట్టాలు వస్తాయి. అదే చోట ప్రతి రోజు వేల మంది భక్తులు స్నానాలు చేస్తున్నారు. ఇక్కడ స్నానం చేయడంతో చర్మ సంబంధిత సమస్యలు, ఇతర అంటు రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కాగా కొంత మంది మురుగునీరు కలిసి గోదావరిలో ప్రవహిస్తున్న ప్రాంతం తెలియక అక్కడే స్నానాలు ఆచరిస్తున్నారు.

పర్యావరణవేత్తల ఆందోళన

పట్టణాలు, గ్రామాల నుంచి వచ్చే డ్రెయినేజీ మురుగు నీరు నేరుగా గోదావరిలో కలుస్తుండటంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. భద్రాచల పట్టణం లాంటి చోట మురుగునీరు ఎటువంటి శుద్ధి చేయకుండా నేరుగా గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. గృహావసరాలకు ఉపయోగించే నీటిలో ఫాస్ఫేట్ లవణాల గోదావరిలో కలుస్తున్నాయి. ఫలితంగా నీటిలో పోషకాల శాతం పెరిగి శైవలాలు వృద్ధి చెందుతున్నాయి. నీటి నాణ్యత తగ్గిపోతోందని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు.ఆమ్లశాతం పెరుగుతోంది. నీటిలో ఎశ్చరేషియా కోలై అనే బాక్టీరియా వృద్ధి చెందుతోంది.



పుష్కర కాలంగా మూలనపడ్డ జలకాలుష్య నివారణ పథకం

మూలనపడ్డ గోదావరి జల కాలుష్య నివారణ పథకం

పట్టణాలు, గ్రామాల్లో వెలువడుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. మూడు కోట్లతో భద్రాచలంలో గోదావరి జల కాలుష్య నివారణ పథకాన్ని నిర్మించింది. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలోని మంచిర్యాల, రామగుండం, భద్రాచలం, రాజమండ్రిల్లో ఆ నాడు రూ.34.19 కోట్లను వెచ్చించి ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో భద్రాచలంలో 2001లో ఈ నిర్మాణంను చేపట్టి 2004లో పూర్తి చేశారు. 2005 ఈ పథకం నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టర్ నిర్వహించగా అనంతరం అటకెక్కింది. పథకం నిర్వహణకు ఏటా రూ.60 లక్షలు కావాల్సి ఉంటుందని అధికారులు చేతులెత్తేసారు. ప్రస్తుతం పథకం నిర్వహణ లేకపోగా ఆనాడు కొనుగోలు చేసిన జనరేటర్ వర్షానికి తడిసి ఎండకు ఎండి తుప్పు పట్టింది.

కేటీపీఎస్ బూడిద నీరు గోదావరిలోకే

కొత్తగూడెం థర్మల్‌పవర్ స్టేషన్ కర్మాగారం నుంచి విడుదలయ్యే బూడిద నీరు పాల్వంచ మండలంలోని సూరారం వద్ద కిన్నెరసాని వాగులో కలుస్తోంది. ఈ నీరు ప్రవహిస్తూ బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీనగర్ సోంపల్లి , బూర్గంపాడు ప్రాంతాల మీదుగా గోదావరిలో కలుస్తోంది. ఇంత భారీ ఎత్తున బూడిద నీరు గోదావరిలో కలుస్తున్నా దానిని నిరోధించే చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో సుమారు ఐదువేల ఎకరాల్లో పంట భూమిలో బూడిద మేటలు వేస్తున్నాయి. కిన్నెరసాని వాగు పరివాహాక ప్రాంతంలోని ప్రజలు తాగునీటికి ఈ బూడిద నీరు ఉపయోగించడంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా పశువులు సైతం ఇదే నీటిని తాగాల్సిన దుస్థితి నెలకొంది. ఇక ఐటీసీ గురించి ఎంత తక్కువ చెప్పుకొటే అంత మంచిది.

కాలుష్య కాసారం!



కొత్తగూడెంలోని సింగరేణి జీకే ఓసీ

ఈ దుమ్ము, ధూళి ప్రాణకోటిని ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా.. సింగరేణికి బొగ్గు కాసులు కురిపిస్తోంది

- పరిశ్రమల ఉద్గారాలకు పంచభూతాలు విలవిల
- అంతరించిపోతున్న జలచరాలు
- మానవాళి ఆరోగ్యంపై దుష్ప్రభావం

(ఆంధ్రజ్యోతి కొత్తగూడెం): బొగ్గు గనులకు జిల్లా ఆలవాలం. సింగరేణికి ఏటా రూ. వందల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుతోంది. వేలాది మందికి ప్రత్యక్షంగా.. లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. గనుల్లో బొగ్గు వెలికి తీస్తుండటంతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం అంతాఇంతా కాదు. పర్యావరణవేత్తలు గగ్గోలు పెట్టినా సింగరేణి పట్టించుకోవడం లేదు.

రోజుకు 60 వేల టన్నుల బొగ్గు వెలికితీత

కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల్లోని ఓపెన్‌కాస్టు బొగ్గుగనుల వల్ల జల, వాయు, నేల కాలుష్యం అవుతున్నాయి. ఓపెన్‌కాస్టుల్లో బ్లాస్టింగ్స్ వల్ల ధ్వని, వాయు, జల కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఈ ఏరియాల్లో రోజుకు 40-60 వేల టన్నుల బొగ్గు ఓపెన్‌కాస్టుల నుంచి బయటికి తీస్తున్నారు. కొత్తగూడెంలోని 5 ఇంక్లైన్ (పివికె), 7 ఇంక్లైన్ భూగర్భ గనుల్లో అనేకసార్లు విషవాయువులు విడుదలై అనేక మంది రోగాలకు గురవుతున్నారు. గనుల్లో జరుపుతున్న పేలుళ్లకు మణుగూరు, కోయగూడెం, పెనగడప, రాంపూర్ ప్రాంతాల్లోని గృహాల గోడలు నెర్రెలిస్తున్నాయి. ఇంధనాలు అధికంగా వాడటం వల్ల గాలిలో నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, దుమ్మూదూళి, సీసం, హైడ్రోకార్బన్, క్బాన్ మోనాక్సైడ్ వంటి విషవాయువులు మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్నాయి.

థర్మల్ పవర్ స్టేషన్‌లతో..

జిల్లాలోని బొగ్గు ఉత్పత్తి కేంద్రాలైన కేటీపీఎస్, నవభారత్ నుంచి కాలుష్యం ఏటికేడు పెరుగుతోంది. థర్మల్ పవర్ స్టేషన్స్ నుంచి ఉష్ణోగ్రతతో పాటు భారీ లోహాలు కలిగిన ఘన, కర్బన సమ్మేళనాలు, బూడిద విడుదల అవుతోంది. పరిశ్రమలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీకి మంగళం పాడటంతో బాధిత గ్రామాల్లో అభివృద్ధి అనేది అంజనం వేసి వెతికినా కన్పించడం లేదు.

పేరుకే పరిమితం

పరిశ్రమల వల్ల వెలువడున్న కాలుష్యాన్ని నియంత్రించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి నోటీసులు జారీ చేసేందుకే పరిమితమవుతోందనే ఆరోపణలున్నాయి. పరిమితికి మించి కాలుష్య ఉద్గారాలను విడుదల చేస్తున్నా సదరు సంస్థలపై కాలుష్య నియంత్రణ శాఖ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



కేటీపీఎస్ కర్మాగారం



రక్తదానం చేస్తున్న జవాన్లు

శభాష్

సీఆర్‌పీఎఫ్ జవాన్లు

భద్రాచలం:. భద్రాచలంలోని 141 బెటాలియన్‌కు చెందిన 114 మంది పోలీసులు ఒకేసారి రక్తదానం చేశారు. కమాండెంట్ సైతం రక్తదానం చేయడంతో ఇదే స్ఫూర్తితో ఇక్కడి అధికారులు సిబ్బంది రక్తదానం చేసేందుకు ఉత్సాహంగా ముందుకొచ్చారు. భద్రాచలం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం సీఆర్‌పీఎఫ్ వెళ్లి రక్తం సేకరించారు. వినాయక చవితి రోజున నిర్వహించిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణ, సేవా కార్యక్రమాల్లోనూ తమ బెటాలియన్ బృందం పాల్గొంటుందని అన్నారు. క్యాక్రమంలో రెండో కమాండెంట్ కైలాస్ చంద్ర, డిప్యూటీ కమాండెంట్ ఉమాకాంత్, అసిస్టెంట్ కమాండెంట్ గీత, కిరణ్‌కుమార్, సీహెచ్ నరేష్, పి. విజయకుమార్ పాల్గొన్నారు.

ఖమ్మానికి మణిహారంగా

వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు



వెలుగుమట్ల ఫారెస్ట్‌పార్కు ముఖద్వారం



వాకింగ్ పాత్

ఖమ్మం కమాన్‌బజార్: ఖమ్మానికి మణిహారంగా వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు అభివృద్ధి చెందుతోంది. హైదరాబాద్ కేబీఆర్ పార్కును మించి 250ఎకరాల్లో వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కు అభివృద్ధి చేస్తున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రత్యేక చొరవతో రూ.5కోట్ల నిధులు మంజూరు చేయించి పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఖమ్మం నగరానికి అతి దగ్గరలో ఉండటంతో ప్రజలకు త్వరగా అందుబాటులోకి తేవాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఖమ్మం నగరంలో విలీనం కాకముందు కొదుమూరు, కొత్తగూడెం, వెలుగుమట్ల తదితర గ్రామాల ప్రజల చేతిలో ఈ ప్రభుత్వ భూమి ఉంది. అప్పటి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ ప్రత్యేక శ్రద్ధలతో ఎంక్రోచ్‌మెంట్‌ను గుర్తించి దీని స్థితిగతులపై అధికారులకు విన్నవించడంతో అటవీశాఖ అధికారులు వారి నుంచి స్వాధీనం చేసుకుని వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే రూ.30లక్షలు వెచ్చించి ముఖద్వారం, చిల్డ్రన్‌పార్కు, పగోడ ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు చెట్ల కింద బల్లలు, వాకింగ్ పాత్, సైకిల్ పాత్‌లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాశివనం, పంచవటి, పవిత్రవనంలను ఏర్పాటుచేస్తున్నారు. రాశివనంలో జన్మనక్షత్రాల మొక్కలు, నవగ్రహాల మొక్కలు రాశులకు సంబంధించిన మొక్కలు పెంచుతున్నారు. ప్రస్తుతం ప్రజలు అక్కడికి వాకింగ్ వెళ్తున్నారు. పార్కు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే భారీగా సందర్శకులు వచ్చే అవకాశం ఉంది.

నేడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సందర్శన

నేడు వెలుగుమట్ల ఫారెస్ట్ పార్కును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సందర్శించనున్నారు. మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఇతర పార్లమెంటు సభ్యులు పార్కును సందర్శిస్తారని అటవీశాఖ అధికారులు తెలిపారు. పార్కు అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలపై చర్చించనున్నట్టు తెలిపారు.



విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాటుచేసిన పగోడ

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసునమోదు

క్రైం: మహిళను వేధిస్తున్న వ్యక్తిపై అర్బన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసునమోదయింది.. రాపర్తి నగర్‌కు చెందిన నారమళ్ల వెంకన్న ధంసలాపురానికి చెందిన మహిళవెంట పడి వేధిస్తుండగా ఆమె షీటీంకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు షీటీం బృందం నిఘావేసి వెంకన్నను అదుపులోకి తీసుకుని షీటీం ఇన్‌చార్జ్ అంజలి వద్దకు తీసుకెళ్లారు. ఆమె కౌన్సెలింగ్ ఇచ్చి అర్బన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పోలీసులు కేసునమోదు చేశారు.

సినిమాలు

● ఆదిత్య	వీఐపీ - 2
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	అర్జున్‌రెడ్డి
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	వివేకం
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

- ● ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్ఈఎల్)
- ● మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- ● సాయంత్రం : 4.30, 6.00
- ● రాత్రి : 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

- ● ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- ● విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309



మామిళ్లగూడెంలో స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..



గణేష్ ఆలయంలో భక్తుల సందడి



జీకే బంజరలో కొలువు దీరిన గణపయ్య

ఓం గణేశాయ నమః

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు ● భక్తుల విశేష పూజలు



గణపతి మాల స్వీకరిస్తున్న దృశ్యం



మామిళ్లగూడెం బాబ ఆలయం వద్ద...

సాంస్కృతికం: నగరంలో వినాయక చవితి వేడుకల్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మండపాలు ఏర్పాటు చేసి వివిధ ఆకృతుల్లో రూపొందించిన గణనాథులన్ని కొలువు దీర్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులచే పుస్తకాలు ఉంచి పూజలు చేయించారు. భక్తులు కొందరు వినాయక దీక్షల్ని స్వీకరించారు. ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులు మమత మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నగరంలోని పలు మండపాల వద్ద కొలువుదీరిన గణపయ్యలను దర్శించుకుని పూజల్ని జరిపించారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ దంపతులు బ్యాంకు కాలనీ మండపంలో పూజల్లో పాల్గొన్నారు. శనివారం నుంచి గణేష్ నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. శివాలయం సెంటర్‌లో 22.6 అడుగుల ఎత్తుతో మట్టి గణపతిని ఏర్పాటు చేశారు.



బస్‌డిపో వెనుక...



రాజీవ్‌నగర్ గుట్టపై....



యూపీహెచ్ కాలనీలో...



బ్యాంకు కాలనీలో బాలసాని కుటుంబ సభ్యులు



డీఆర్‌డీఏ వద్ద ఏర్పాటు చేసిన భారీ సెట్టింగ్



పాండురంగాపురంలో...



'మమత'లో ఎమ్మెల్యే పూజలు



బాహుబలి గణపయ్య..

'కార్మికుల వేతనాల్లో కోతలపై విచారణ జరిపించాలి'

మయూరిసెంటర్: నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల జులై నెల వేతనాల కోతలపై విచారణ జరిపించాలని, తొలగించిన కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం మేయర్ పాపాలాల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, సీపీఐ నగర కార్యదర్శి ఎస్‌కే. జానీమియా మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ జరిగే కౌన్సిల్ సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు బొడ్డు పాపారావు, నకిరికంటి కృష్ణ, లక్ష్మీనారాయణ, సాంబశివారెడ్డి, గాంధీ పాల్గొన్నారు.

'అద్దె బస్సు డ్రైవర్లకు సమాన వేతనం ఇవ్వాలి'

మయూరిసెంటర్: జిల్లావ్యాప్తంగా ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లకు పర్మినెంట్ డ్రైవర్లతో సమాన వేతనం చెల్లించాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి జి. రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఖమ్మం డిపో హైర్ బస్సు డ్రైవర్ల వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాన వేతనం ఇవ్వాలని దేశంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఏ. రామారావు, సైదులు, విప్లవ్‌కుమార్, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకాలతో ఓ సాయంత్రం

సాంస్కృతికం: ప్రజానాట్య మండలి నేత పన్నాల మధుసూదన్‌రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఈ ఆదివారం 'మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకాల్లో ఓ సాయంత్రం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏఎస్ కుమార్, జోజి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

ఉర్రూతలూగించిన జానపదజాతర

ఆకట్టుకున్న కళారూపాలు ● జానపద కళలను బతికించుకోవాలి: ఐడీసీ చైర్మన్ బేగ్




ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు, కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఐడీసీ చైర్మన్ బేగ్

సాంస్కృతికం: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి తెలంగాణరాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర జానపద కళాజాతర కార్యక్రమం అందరిని ఉర్రూతలూగించింది జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన కళాకారులు తమ కళారూపాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఉగ్గుడోలు కథలు, బైండ్లకథలు, రాజన్నడోలు, మల్లన్నస్వామి, గంగిరెద్దుల సయ్యాటలు, కోలాట ప్రదర్శనలు, బతుకమ్మ జాతర సంబరాలు, చెక్క భజనల ఆనందాలు అందరిని ఆనందపరిచాయి. ప్రపంచ జానపద కళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత ర్యాలీని నిర్వహించారు. డీపీఆర్వో శ్రీనివాసరావు జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. కళాక్షేత్రంనుంచి మయూరిసెంటర్, బస్టాండ్ మీదుగా వివిధవిన్యాసాలతో, కళాప్రదర్శనలతో ర్యాలీ కొనసాగింది. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన జానపద జాతర కార్యక్రమాన్ని రాష్ట్రపారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ బుడన్‌బేగ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద కళలలను అందరం బతికించుకోవాలని కోరారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెంచు లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 40వేల మంది కళాకారులున్నారని తెలిపారు. తమ సంఘం పేద కళాకారులకోసం ఏర్పాటైందన్నారు. డీపీఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జానపద జాతరలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాఅధ్యక్షుడు పమ్మి రవి ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి, లాయర్ జేఏసీ నేత తిరుమలరావు, కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఏపీవో వల్లోజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని

28న ధర్నా

ఎడ్యుకేషన్: కేజీబీవీ టీచర్ల, ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, వీరబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాలో అందరూ పాల్గొనాలని కోరారు.

సెర్ప్ ఉద్యోగులకు

ఏఐటీయూసీ మద్దతు

మయూరి సెంటర్: రాష్ట్రంలో సెర్ప్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి వేతనాలు ప్రభుత్వమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాచౌక్‌లో 11వ రోజుకు చేరిన సెర్ప్ సిబ్బంది సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సెర్ప్ ఉద్యోగులు 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తాటి వెంకటేశ్వరావు, వై. సాంబశివారెడ్డి తదితరులు ఉన్నారు.

'మండపాల నిర్వాహకులు పేర్లు నమోదు చేసుకోవాలి'

సాంస్కృతికం: నగరంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల నిర్వాహకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వినోద్ లహోటీ, కీసర జైపాల్‌రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. ఉచిత కరెంటుకు ఆధార్ కార్డు జీరాక్స్ సమర్పించి ఉత్సవ సమితి రశీదు పొందాలన్నారు. ఇప్పటివరకు వివరాలు అందించిన వారు వెంటనే సంప్రదించాలని పేర్కొన్నారు. 9949935524, 9885343389 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఘనంగా నారాయణ గురుజయంతి

ఎడ్యుకేషన్: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం బహుజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీనారాయణ గురు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు నరేష్, సురేష్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

నీలి కిరోసిన్ పట్టివేత

క్రైం: టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేసి మూడు డ్రమ్ముల నీలి కిరోసిన్ స్వాధీనం చేసుకున్నారు. త్రీటౌన్‌లోని గణేష్‌నగర్‌లో నీటి కిరోసిన్‌ను అక్రమంగా తరలిస్తుండగా శనివారం టాస్క్‌ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకుని త్రీటౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు బాస్కెట్‌బాల్ ఎంపికలు

స్పోర్ట్స్: జిల్లా బాస్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో సబ్ జూనియర్ (అండర్ - 13) బాలుర, బాలికల జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్టు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఎంవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 10 నుంచి జగిత్యాలలో జరిగే మూడో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డును తీసుకుని ఆదివారం సాయంత్రం మూడు గంటలకల్లా హాజరుకావాలని ఆయన తెలిపారు. ఇతర సమాచారం కోసం 7842143584 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సరైన పత్రాలు లేని ద్విచక్రవాహనాల స్వాధీనం

క్రైం: సరైన పత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలను టుటౌన్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు.. నాకా బందీ నిర్వహిస్తుండగా ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారుల నుంచి ఈ వాహనాలను స్వాధీనం పోలీసులు తెలిపారు.

ఏడులోగా అడ్మిషన్లు పొందండి

ఎడ్యుకేషన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వచ్చే నెల ఏడులోగా డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు పొందవచ్చని నగర రీజనల్ సెంటర్ ఏడీ రమాదేవి తెలిపారు. అలాగే పీపీ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోనూ చేరవచ్చన్నారు. వివరాలకు 08742 - 227877లో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యేకు టీఆర్ఎస్ నాయకుల కృతజ్ఞతలు



కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

గాంధీచౌక్: గణేష్ నవరాత్రుల సందర్భంగా స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేసిన అన్ని వినాయక మండపాలకు ఎమ్మెల్యే సొంత ఖర్చుతో ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్నందుకు టీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల అభిషేక్, యువజన విభాగం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తును అందించేందుకు విద్యుత్ శాఖకు రూ. 3 లక్షలు చెల్లించారని, ఇది ఎంతో గొప్ప విషయమని తూముల అభిలాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు కుక్కల రాజు, కాలు, బెజివాడ అనిష్, మణి, అరుణ్, క్రాంతి, సాయి, జేసీ బాయ్స్ యూత్, జెండాల సెంటర్ యూత్ పాల్గొన్నారు.






గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహం వద్ద శుక్ర, శనివారం పూజలు నిర్వహిస్తున్న సిబ్బంది

'మహిళలు చైతన్యవంతులు కావాలి'

ఎడ్యుకేషన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా చైతన్యం కావాలని ప్రముఖ న్యాయవాది వనం కృష్ణవేణి అన్నారు. 'మహిళలు సమానత్వం' అనే అంశంపై శనివారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

స్వచ్ఛభారత్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ కళాశాల కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిపారు.

దివ్యాంగులకు పండ్లు, పుస్తకాల పంపిణీ

అర్బన్: ఖమ్మం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాపర్తినగర్‌లోని మానసిక వికలాంగ విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డి. శ్రీతేజ మాట్లాడుతూ అసహాయులకు సేవ చేయాలన్న సంకల్పంతో అసోసియేషన్ స్థాపించామన్నారు. సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు కొర్లకుంట ఓంశ్రీ, కొత్తగుండ్ల శాంతిశ్రీ, సంతోష్, ప్రియాంక, సాయిచరణ్, భార్గవ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఎస్టీ సెల్ బలోపేతానికి కృషి చేయాలి'



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

అర్బన్: జిల్లాలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ బలోపేతానికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం అన్నారు. కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా రాములు నాయక్ నియమితులైన సందర్భంగా డీసీసీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాములు నాయక్ ఎస్ఐగా పదవీ విరమణ అనంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటు పడుతుండటం అభినందనీయం అన్నారు.. ఆయన సేవకు గుర్తింపుగా ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా నియమించారన్నారు. కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ నాయకులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మైనార్టీసెల్ నాయకులు తాజుద్దీన్, మహిళా కాంగ్రెస్ నాయకులు బండి మణి పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ సేవలు విస్తృతం చేయాలి'

రఘునాథపాలెం: అంగన్‌వాడీ సేవలు విస్తృతం చేయాలని ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని మంచుకొండ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులతో ముచ్చటించారు. వారి సామర్థ్యాన్ని పరిరక్షించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ విమలను అభినందించారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి :

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. మంచుకొండ జడ్పీఎస్ఎస్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లిఖార్జున శర్మ, సర్పంచ్ చెన్నులింగం, ఎస్ఎంసీ ఛైర్మన్, అధ్యాపకులు, నెహ్రూ యువ కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ :

శివాయిగూడెం కొత్తకాలనీలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారవి, బండారు రమేష్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వీర్వోల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతూ వీఆర్వోల సంఘం నాయకులు

రఘునాథపాలెం: వీఆర్వోల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 30న ర్యాలీని నిర్వహించనున్నట్టు వీఆర్వోల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చీమల నాగేందర్, అన్నం రవికుమార్ తెలిపారు. శనివారం వీఆర్వోల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంలో క్షేత్రస్థాయిలో వీఆర్వోలు కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. రెవెన్యూను వ్యవసాయశాఖలో విలీనం చేయడం తగదన్నారు. ఈ ర్యాలీలో వీఆర్వోలు అందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో సైదులు, రాంచంద్రు, రాములు, సిలారు వీరన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

పోలీసు అధికారులకు కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశాలు



మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్: నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌ను ఆదేశించారు. పోలీసు, నగర పాలక సంస్థ అధికారులతో శనివారం ప్రజ్ఞా సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని వివిధ కూడళ్లలో ప్రధాన రహదారిపై రద్దీని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్ల విస్తరణతోపాటు పార్కింగ్, స్పీడ్‌బ్రేకర్లు, విద్యుదీకరణ వంటి ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి పనులను సత్వరమే పూర్తిచేయాలని, నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వైరా రోడ్డు పరిధిలో మయూరిసెంటర్ నుంచి జిల్లాపరిషత్ వరకు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలను నివారించేందుకు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు వైరారోడ్డు, బైపాస్‌రోడ్డులో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పాదచారులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దీపావళిలోపు నగరమంతా ఎల్ఈడీ బల్బులను ఏర్పాటుచేయాలని నగర పాలక సంస్థ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహనాలను పార్కింగ్ స్థలంలో నిలపాలని, లేకపోతే అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ హన్మంతు కొడింబ, డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ గణేష్, ట్రాఫిక్‌సీఐ నరేష్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీనివాస్, సీఐలు పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి





పులిపాటి కళాశాలలో.., జాగృతి ఆధ్వర్యంలో...

సాంస్కృతికం: నగరంలో మదర్‌థెరిస్సా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని పులిపాటి నర్సింగ్, పారామెడికల్ కళాశాలలో పులిపాటి విద్యాసంస్థల ఛైర్మన్ పులిపాటి ప్రసాద్ మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవల్ని కొనియాడారు.

దుస్తుల పంపిణీ...

మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా నగరంలోని గాంధీనగర్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో దుస్తుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, కో కన్వీనర్ తన్నీరు శోభారాణి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో :

నగరంలోని దుర్గాభవాని వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ప్లాటినం ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో :

నగరంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా సేవాభావాన్ని కొనియాడారు.

చీరలు పంపిణీ

చర్చికాంపౌండ్: నగరంలోని త్రీటౌన్ ఏరియాలో మదర్‌థెరిస్సా జయంతిని శనివారం జాగృతి వైద్య విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రీటౌన్ సీఐ వెంకన్నబాబు, సీఐ అంజలి, తెలంగాణ జాగృతి మహిళా నాయకులు గట్టు కరుణ, బానోతు ప్రమీల హాజరై స్థానిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాగృతి వైద్య విభాగం జిల్లా కన్వీనర్ డాక్టర్ చిన్ని, ఉమాసాంబశివరావు, నాగేశ్వరరావు, కార్పొరేటర్ ఉమారాణి, శోభారాణి, సంపత్ పాల్గొన్నారు.

నగరంలో మేయర్ విస్తృత పర్యటన



పార్శీబంధంలో పర్యటిస్తున్న మేయర్

కార్పొరేషన్: నగరంలోని 12, 15, 16 డివిజన్లలో శనివారం మేయర్ పాపాలాల్ పర్యటించారు. ఆయా డివిజన్ల పరిధిలోని పార్శీబంధం, ముస్తఫానగర్, పాకబండబజార్‌లలో పర్యటించిన ఆయన పారిశుధ్య నిర్వాహణ, మంచి నీటి సరఫరా పరిశీలించారు. పార్శీబంధం నుంచి అల్లీపురం రోడ్డు వరకు రెండు లింకురోడ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. వెంటనే అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పార్శీబంధం మసీదు, పాకబండ ప్రాంతాల్లోని బావుల్లో నీటిని ప్రజలు వాడుతున్నారని, చెత్తాచెదారం పడకుండా జాలీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముస్తఫానగర్‌లో శిథిలావస్థకు చేరిన డ్రెయినేజీ స్థానంలో కొత్త వాటిని నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, గాజుల వసంత, డీఈ స్వరూపరాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, శంకర్ పాల్గొన్నారు.

నలుగురు సిబ్బంది తొలగింపు

పార్కుల్లో విధులకు గైర్హాజరైన నలుగురు సిబ్బందిని తొలిగిస్తున్నట్టు మేయర్ పాపాలాల్ తెలిపారు. 27, 32డివిజన్లలో పార్కులను తనిఖీ చేసిన మేయర్ వీరన్న, ఏసు, కె.రవి, సీహెచ్ రవిలను విధులకు గైర్హాజరుకావడంతో వారిని తొలిగిస్తున్నట్టు మేయర్ తెలిపారు.

'ముదిరాజ్‌లు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి'



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కామేపల్లి: ముదిరాజ్‌లు సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొత్తలింగాల గ్రామంలోని లక్ష్మీఫంక్షన్‌హాల్‌లో శనివారం మండల మహాసభ జిల్లా నాయకుడు గాదె రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ ముదిరాజ్ సమస్యలను పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ ఏగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ హన్మంతరావు, సైదులు, శ్రీనివాసరావు, లింగం రవి, విఠల్‌రావు పాల్గొన్నారు.



కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు చేస్తున్న భక్తులు

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	40
వంకాయ	34
బెండకాయ	24
పచ్చిమిర్చి	44
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	15
దొండకాయ	26
పొట్లకాయ	24
దోసకాయ	30
చిక్కుడు	50
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	24
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	40
క్యారెట్	50
బీట్‌రూట్	32
ముల్లంగి	40
కంద	60
బీన్స్	50
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	30

- ఖమ్మం స్పోర్ట్స్

శాస్త్రీయ విజ్ఞానకేంద్రానికి పాలేరు రైతులు

కూసుమంచి: హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోగల శాస్త్రీయ విజ్ఞానకేంద్రానికి శనివారం పాలేరు నియోజకవర్గ రైతులు తరలివెళ్లారు. పాలేరు ఆత్మకమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి, నేలకొండపల్లి, కొండపల్లి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన100మంది రైతులు వెళ్లారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వరి, జొన్న, నూనెగింజల పరిశోధనాకేంద్రం, ఉద్యానవనకేంద్రం, పశువిజ్ఞనకేంద్రం సందర్శించి నట్లు ఏడీఏ వాణి తెలిపారు. కార్యక్రమంలో ఆత్మఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, ఆయామండలాల ఏవోలు, ఆత్మకమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

'మరుగుదొడ్డి లేకపోతే రూ.500 జరిమానా'

నేలకొండపల్లి: మరుగుదొడ్డి లేని వారు మరుగుదొడ్డి నిర్మించుకోవటానికి ప్రభుత్వం రూ.12వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నప్పటికీ, కొంతమంది మరుగుదొడ్లు నిర్మించుకోవటంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వం ప్రోత్సహించినప్పటికీ మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి రూ.500 జరిమానా విధించటంతో పాటు, ప్రభుత్వం నుంచి అందే అన్ని సౌకర్యాలను నిలిపివేస్తామని ఎంపీడీవో ఆళ్ళ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 13 నాటికి మండలాన్ని సంపూర్ణ మరుగుదొడ్లు ఉన్న మండలంగా ప్రకటించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి ఐకేపీ ద్వారా రుణాలివ్వటానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో ఈఓఆర్డీ ప్రభాకర్‌రావు, ఏపీఓ రావెళ్ళ సునీత, ఏపీఎం అశోకరాణి, వీఓలు, వీసీఓలు, గ్రామదీపికలు, పంచాయతీ కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు: సీపీఎం

ఖమ్మంరూరల్: ప్రజలెదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమరశీల పోరాటాలు నిర్వహంచాలని సీపీఎం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ కోరారు. మండల పరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో పార్టీ కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాటాడారు. పాలేరులోని నాలుగు మండలాలల్లో అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించాలని డిమాండ్‌చేశారు. దళితులకు మూడెకరాలభూమి అందించాలన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి టి.శ్రీనివాస్‌రావు, మండల కార్యదర్శి నండ్రప్రసాద్, బందెల వెంకయ్య, పి.సంగ్య, జె.సంగయ్య, పెద్దవెంకటరెడ్డి, సిద్దినేని కోటయ్య, తమ్మినేని కమలమ్మ, వెంకటరమణ, ఎన్.కృష్ణ పాల్గొన్నారు.

నేడు సర్పంచుల సదస్సు

తిరుమలాయపాలెం: ఖమ్మంలో కెమిస్ట్రీ భవనంలో ఆదివారం సర్పంచుల సంఘం జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్టు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని సర్పంచ్‌లందరూ సమావేశానికి హాజరుకావాలన్నారు. ఈసమావేశానరికి రాష్ట్ర అధ్యక్షుతు సత్యనారాయణరెడ్డితోపాటు రాష్ట్ర నేతలు పాల్గొంటారని తెలిపారు.

కొలువుదీరిన గణనాథులు


తిరుమలాయపాలెంలో పూజలు చేస్తున్న భక్తులు


తల్లంపాడులో పూజచేస్తున్న పిల్లలు


ముత్తగూడెంలో...

తిరుమలాయపాలెం: గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోనిపలు ప్రాంతాలలో వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కాకరవాయి, తిరుమ లాయపాలెం, బీరోలు, జూపెడ, పిండిప్రోలు, దమ్మాయిగూడెం, మేడిదపల్లి, సుబ్లేడు, కొక్కిరేణి, మహ్మదాపురం, జల్లేపల్లి, బచ్చోడు తదితర గ్రామాలలో గణేష్ ఉత్సవాలు జరిపారు. ఈసందర్భంగా తిరుమలా యపాలెంలో ఎన్ఆర్ఐ స్వర్ణ వివేక్‌భారీ గణేష్‌విగ్రహాన్ని వితరణచేశారు. విగ్రహంవద్ద ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో కొప్పు ల వెంకటరావు, పోట్లప్రవీణ్, ప్రసాద్, తాటికొండ కిరణ్, మధు, బాబురావు పాల్గొన్నారు

అన్నదానం: గణేష్ నవరాత్రులలో భాగంగా బీసీ కాలనీలో యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం బారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500లమందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో యువసేన నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలోని మండపాలలోశుక్రవారం వినాయకుడు కొలువుదీరాడు. ఈసందర్భంగా 11రోజులపాటు గ్రామాలలో గణపతి నవరాత్రులు ఘనంగా జరగనున్నాయి. ఈనవరాత్రులు భక్తులునిత్య పూజలు చేస్తూ మొక్కులుచెల్లించుకుంటారు. ఆఖరిరోజున గ్రామాలలో వినాయక విగ్రహాలను మేళ, తాళాలలతో ఘనంగా ఊరేగించి ఆయా గ్రామాలలోని చెరువుల్లోనిమజ్జనం చేయడం జరుగుతుంది. తల్లంపాడు గ్రామంలో శ్రీమహత్మా యువక మండలి ఆధ్వర్యంలో వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్నారు.

'ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత స్వర్ణకుమారికి లేదు'

తిరుమలాయపాలెం: కేసీఆర్‌ను విమర్శించే అర్హతటీడీపీ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారికి లేదని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోడ మంగిలాల్‌తెలిపారు. శనివారం తిరుమలాయపాలెంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకివచ్చాకే ప్రజలు జీవన స్థితిగతులలో మార్పులు వచ్చాయన్నారు. జిల్లాలో మంత్రితుమ్మల నాగేశ్వరరావు కృషితో 60 ఏళ్లలో జరగని అభివృద్ధిరెండేళ్లలో చూపించారన్నారు. భక్తరామదాసు ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిందని స్వర్ణకుమారి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని హితవుపలికారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు పుసులూరి రమేష్‌బాబు, ఎంపీటీసీ దామోదర్, నాయకులు కొలిచలం వెంకటేశ్వర్లు, గుంటి పుల్లయ్య, పోట్లవెంకటేశ్వర్లు, రేగళ్ల రామారావు తదిరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంగిలాల్

అభివృద్ధి చూడలేని తెలుగుదేశం

నేలకొండపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు టీడీపీ నాయకులకు కనపడటం లేదని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెన్నపూసల సీతారాములు శనివారం విమర్శించారు. ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారని, జిల్లాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. పాలేరు నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకు సాగునీరందించే భక్తరామదాసు ఎత్తిపోతలను రికార్డు సమయంలో పూర్తి చేయించిన మంత్రి తుమ్మలను అభినందించాల్సింది పోయి, అవినీతి జరిగిందంటూ విమర్శలు చేయటంలో అర్థం లేదన్నారు.

ఎంఆర్ టీకాల పంపిణీ పరిశీలన

కూసుమంచి: మండలంలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆపీసర్ డాక్టర్ రాంబాబు పరిశీలించారు. కూసుమంచిలోని ప్రగతి విద్యాలయం, చేగొమ్మ, అగ్రహారం అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలో టీకాల పంపిణీ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. టీకాల పంపిణీలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ఏఎన్‌ఎంలను హెచ్చరించారు. టీకాల పంపిణీ అనంతరం గంటవరకు పిల్లలను అబ్జర్వేషన్‌లో ఉంచాలని తెలిపారు. తట్టు రూబెల్లా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు అరికట్టేందుకు తల్లితండ్రులు విధిగా తమ పిల్లలకు వాక్సినేషన్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కృష్ణవేణి, హెచ్ఏ విజయ్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

శ్రీనారాయణ గురు జయంతి వేడుకలు

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయిలో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో మానవతావాది శ్రీనారాయణగురు 164వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఎస్పీ పాలేరు ప్రధాన కార్యదర్శి గుండెబోయిన ఎర్రయ్య మాట్లాడుతూ.. విద్యావ్యాప్తికోసం కృషిచేసిన బహుజన సిద్దాంతకర్త అనితెలిపారు. సామాజిక తత్వవేత్త ఒకే కులం ఒకేజాతి, ఒకే దేవుడని అందరు సమానంగా జీవించాలని ఉద్బోధించారన్నారు. ఈకార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నల్లగట్ట శంకర్, బీఎస్పీ మండల అధ్యక్షుడు ఎస్‌కె జిలాని, కె.కుమార్,శ్రీకాంత్,రమేష్, బాలాజీ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను పరిశీలించిన టీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంరూరల్: మండలపరిధిలోని మద్దులపల్లిగ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను శనివారం టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లాలోడబుల్ బెడ్‌రూం ఇళ్లు శరవేగంగా నిర్మాణం జరుగుతోందన్నారు. ఇల్లులేనిప్రతి పేదవారికి ఇళ్లునిర్మించి అందించడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎస్సీసెల్ నాయకుడు కొప్పుల ఆంజనేయులు, సొసైటీడైరక్టర్‌జర్పులలక్ష్మణ్, ఎంపీటీసీయండపల్లి రవి, ప్రతాపనేని రఘు, పోలేపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాదారపు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లింగయ్య, ఉపేందర్, ముత్తేశం, రాములు తదితరులు పాల్గొన్నారు.

29,30న మండలస్థాయి పాఠశాల క్రీడలు

ఖమ్మంరూరల్: ఈనెల29,30 తేదీలలో మండలస్థాయి పాఠశాల క్రీడలు ప్రారంభించనున్నట్లు ఎంఈవో శేషుకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న మండల పరిధిలోని గొల్లగూడెంగ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలికలకు, 30న నాయుడు పేటలోని కరుణగిరిలోని కారుణ్య విద్యాలయంలో బాలురకు క్రీడలు నిర్వహింస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా మధర్‌థెరిస్సా జయంతి వేడుకలు

తిరుమలాయపాలెం: భారతరత్న మధర్‌థెరిస్సా జయంతిని శనివారం మండలంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎల్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. మదర్‌థెరిస్సా దేశంలో పేదలకు, రోగులకు, అనాథలకు ఎనలేని సేవలుచేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆలేటిరాములు, మేకల రాజు, ఏగూరి ప్రమోద్, ఉబ్బని చిన్ని, బిక్కెన్‌పాష, కోండ్రు రమేష్, పప్పులశ్రీను, కొప్పులరాజేష్ పాల్గొన్నారు.

గోపాలమిత్రకు సన్మానం

నేలకొండపల్లి: గోపాలమిత్రగా రైతులకు ఉత్తమ సేవలందించినందులకు అవార్డు అందుకున్న గోపాలమిత్ర తాజ్‌పాషాను శనివారం రావిగూడెంలో జరిగిన గోపాలమిత్రుల సమావేశంలో సత్కరించారు. సంస్థ అ. ధ్యక్షుడు కొర్లకుంట నాగేశ్వరరావు, ఈవో డాక్టర్ వెంకటనారాయణ, సహచర గోపాలమిత్రలు తాజ్‌పాషాను సన్మానించారు. ప్రతి గోపాలమిత్ర తాజ్‌పాషాను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పుల్లయ్య, గోపాలమిత్రలు నారాయణ, ఆంజనేయులు, నాగేశ్వరరావు, కోటయ్య, వెంకటేశ్వర్లు, నరేష్ పాల్గొన్నారు.


తాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

తుమ్మలకు ఆత్మ కమిటీ సభ్యుల పరామర్శ


మంత్రి తుమ్మలను పరామర్శిస్తునర్న ఆత్మ కమిటీ సభ్యులు

ఖమ్మంరూరల్: స్వల్ప అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికిచేరిన రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ మద్దిమల్లారెడ్డిఆధ్వర్యంలో ఆత్మ కమిటీసభ్యులు శనివారం హైదరాబాదులో పరామర్శించారు. అనంతరం ఆత్మ కమిటీ సభ్యులు, వ్యవసాయవాఖ అధికారులు హైదరాబాదులోని ఐఆర్ఆర్, ఏఆర్ఐ, ఏఐపీఆర్‌పీ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈసందర్భంగా కొత్తరకం వ్యవసాయ పరికరాలు, మొక్కజొన్న, వరిపంటలను సందర్శించారు. కార్యక్రమంలో ఏడీఏ వాణి,పాలేరులోని నాలుగుమండలాల వ్యవసాయాశాఖ అధికారులు , ఎంపీటీసీలు, లావణ్య, ఝాన్సీ,బోజెడ్లవెంకటయ్య, అనుములరాంరెడ్డి, వి.రామయ్య, అనంతరాములు, వీరారెడ్డి, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.